
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 3, మార్చి 2025 | 16 పేజీలు


## ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు చదువే అత్యుత్తమైన ఆయుధం



16లో.. ఏకలవ్య రెసిడెన్షియల్ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే మంత్రి ఛాంబర్ ముందు ధర్నా



# కేటీఆర్ హెచ్చరిక

- మేడిగడ్డ ప్రమాదం కుట్రపూరితం
- కేసీఆర్ మీద కోపంతో మేడిగడ్డ పర్రెను సరి చేయకుండా రైతులను గోస పెడుతున్నారు
- కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తడి దుంకినయి
- ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు

2 లో..

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త : కేసీఆర్ అంటే కాళేశ్వరం, కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించి కేసీఆర్‌పై ఉన్న కోపం, ద్వేషంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయేలా రేవంత్ సర్కార్ చేస్తోందని ఆరోపించారు. సిరిసిల్ల, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో సాగునీరు లేక వ్యవసాయం సంక్షోభంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని విమర్శించారు.



## నేడు ఎమ్మెల్సీ

# ఓట్ల లెక్కింపు

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి

### మాక్ కౌంటింగ్ నిర్వహించిన అధికారులు

కరీంనగర్, ప్రభాతవార్త: కరీంనగర్, ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల యంత్రాంగం ఏర్పాట్లు ఆదివారం పూర్తిచేసింది. ఈ నెల 3న నగరంలోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ మొదలు కానుండగా,అందుకోసం మొత్తం 35 టేబుళ్లు వినియోగించనున్నారు. అందులో 21 పట్టభద్రుల ఓట్ల కోసం, 14 టేబుళ్లు ఉపాధ్యాయుల ఓట్లు కోసం ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ వద్ద నలుగురు సిబ్బంది విధులు నిర్వర్తించనుండగా, ఒక మైక్రో అబ్జర్వర్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు లెక్కింపు అసిస్టెంట్లు ఉన్నారు.వారందరికీ శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సంబంధిత అధికారులు శిక్షణ ఇచ్చారు.లెక్కింపు కోసం మొత్తం 800 మంది సిబ్బందిని వినియోగించనున్నారు.



2 లో..



16 లో..

## బచపన్, అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లకు

# జాతీయ స్థాయి ఫ్రాంచైజీ అవార్డులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త: జగిత్యాల పట్టణానికి చెందిన బచపన్ స్కూల్ మరియు అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ బ్రాంచీలకు 2024  25 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయి ఉత్తమ ఫ్రాంచైజీ అవార్డులు వరించడం జరిగింది.బచపన్ కు ఇన్నోవేటివ్ లెర్నింగ్ స్పేస్ విభాగంలో మరియు ఎహెచ్ పిస్ కు స్టెల్లార్ స్కూల్ అఫ్ ది ఇయర్ విభాగంలో అవార్డులు దక్కాయి.

## శ్రీపాదరావు ఆశయ సాధన కోసం

# నిరంతరం కృషి

### జయంతి వేడుకల్లో పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని  ప్రభాతవార్త: దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు ఆశయ సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానని శ్రీపాదరావు తనయుడు రాష్ట్ర ఐటీ మంత్రి  శ్రీధర్ బాబు అన్నారు. శ్రీపాదరావు 88వ జయంతిని ఆదివారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.  పట్టణంలో శ్రీపాద చౌక్ వద్ద ఉన్న  దుద్దిల్ల శ్రీపాద రావు గారి విగ్రహానికి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.



16లో..

# 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే మంత్రి ఛాంబర్ ముందు ధర్నా కేటీఆర్ హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి..

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండాలో రైతులను కలిసి వారి సమస్యలను విన్నారు. సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు. ఎండిన పంట పొలాలను కేటీఆర్ కు చూపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

"కేసీఆర్ గారు కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే, దేవునిగుట్ట తండాలో రైతులు సాగు చేసేవారు. మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ చేసి నీళ్లు ఇవ్వొచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఎర్రటి ఎండల్లో కూడా అప్పర్ మానేరు, మిడ్ మానేరు ద్వారా వాగులు, చెరువులు నింపి రైతులను కాపాడాం. ఇప్పుడు సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లు విడుదల చేయకపోతే, మంత్రి ఛాంబర్ ముందు ధర్నా చేస్తా," అని కేటీఆర్ హెచ్చరించారు. "కేసీఆర్‌పై కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి, రైతులను గోస పెట్టొద్దు. రేవంత్ రెడ్డి ఇప్పటికే 450 మంది రైతులను పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతు బంధును కూడా ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు, నీళ్లు ఇచ్చే తెలివి లేదు," అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లు పాతాళంలోకి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాల్లో కలిసిపోయాయి. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. 1 టీఎంసీ నీటిని మల్కపేట రిజర్వాయర్‌కు





విడుదల చేస్తే ఈ ప్రాంతంలోని రైతులు వ్యవసాయం చేయడానికి సరిపోతుంది. తాగునీటికి 3 టీఎంసీలు చాలు, ఇంకా 13 టీఎంసీలు మిగులుతాయి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదు," అని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతులు గుండె ధైర్యంతో వ్యవసాయాన్ని కొనసాగించాలన్న కేటీఆర్, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడాలన్నారు. సాగునీళ్లు విడుదల చేయకపోతే, అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు





మొదటి పేజీ తరువాయి..

ఇందులో 20 శాతం రిజర్వ్ సిబ్బందిని నియమించారు. అత్యంత పటిష్టమైన భద్రత నడుమ లెక్కింపు చేపట్టనుండగా, ప్రతి టేబుల్ వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరాయంగా కొనసాగనుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుండగా, పూర్తయ్యే సరికి సుదీర్ఘ సమయం తీసుకోనున్న నేపథ్యంలో మూడు షిఫ్టుల్లో లెక్కింపు సిబ్బంది విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు చేపడుతున్నారు.

**మాక్ కౌంటింగ్ పూర్తి:**

సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఆదివారం మాక్ కౌంటింగ్ ను ఎన్నికల అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో పాల్గొనబోయే సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించేందుకు ఈ మాక్ కౌంటింగ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ మాక్ కౌంటింగ్ ద్వారా ఎటువంటి పొరపాట్లకు, తప్పిదాలకు, ఆస్కారం లేకుండా కౌంటింగ్ సజావుగా సాగుతుందని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. శిక్షణలో ఇచ్చిన ఆదేశాలను, సూచనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను విధిగా పాటించాలని ఆదేశించారు. మాక్ కౌంటింగ్ లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కౌంటింగ్ సూపర్వైజర్లు, సిబ్బందికి ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు విధానాన్ని, నిబంధనలు, మార్గదర్శకాలను వివరించారు. లెక్కింపు కేంద్రం ఆవరణలో మీడియా సెల్ ను ఏర్పాటు చేశారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, లెక్కింపు సిబ్బంది పాల్గొన్నారు.



## 91వ సుభాష్ చంద్రబోస్ 9వర్ధంతి

ఖమ్మం మార్చి 2, ప్రభాతవార్త:

సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సిద్ధాంతకర్త రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్లను ఖమ్మం నగరంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ ..భారత విప్లవ ఉద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు గిరిజనేతర పేద ప్రజలకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందని వారన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో కరెంటు, రహదారి , విద్య, వైద్యం అభివృద్ధి చెందాలని అనేక ప్రజా పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న చూపిన మార్గదర్శకం పార్టీకి అమోఘంగా ఉందని వారన్నారు. ఖమ్మం పట్టణంలో మార్చ్ 9 తారీఖున నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు శోభ, డివిజన్ నాయకులు కే శ్రీనివాస్, వి వెంకటేష్, టూటౌన్ కార్యదర్శి సత్తార్ మియా, నాయకులు లక్ష్మి, జాస్మిన్, శారద, లింగయ్య, జై గురువయ్య, పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అవసరం




**వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో వీడ్కోలు**

ఖమ్మం విద్యా విభాగం మార్చి 2, ప్రభాతవార్త:

వి.డి.వోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల వేడుక జరిగింది. ఎప్పుడూ పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారులు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. వేదిక చప్పట్లతో మారుమోగింది. కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , రెజొనెన్స్ డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్ , కె శ్రీధర్రావుగారు, నీలిమ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితంలో ప్రధానమైన అంశాలు తల్లిదండ్రులు గురువులు. గురువు దేశ ప్రతిష్ట, ఉన్నత శిఖరాలు ఎదగటానికి బాలబాలికలు విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణతోద్దుడుతుందని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన మన రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో మాత్రమే జరుగుతుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి



పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించరాదన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సామాజిక అవగాహన పెంచే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులైతే, వారి తరువాత అధ్యాపకులదే ప్రముఖ స్థానమని, కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుండే విధంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలిమ, ప్రిన్సిపల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

ఖమ్మంకల్చరల్, మార్చి 2 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం నెలవంక కనిపించడంతో ఆదివారం నుంచి నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలు చేయనున్నారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో మజీద్లను అందంగా అలంకరించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలు చేసేందుకు వీలుగా మజీద్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులు 3 ఒక గంట ముందే ఇంటికి వెళ్లిపోయేలా ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

## సమాజానికి ఆదర్శప్రాయుడు శ్రీపాదరావు

క్రైమ్ ఖమ్మం మార్చి 2 ప్రభాతవార్త

నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధి మీద దృష్టి సారించి సమాజానికి ఆదర్శప్రాయుడుగా నిలిచిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఆదర్శప్రాయుడని పోలీసు శాఖ ఘనంగా నివాళులర్పించింది. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన వేడుకలలో పోలీస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు నరేష్ కుమార్ ,ప్రసాదరావు కుమార్ స్వామి , ఆ రైలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం.. అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞల కొనసాగింపు

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:
రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వఋద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.03.2025 నుంచి 01.04.2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దఋష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. సిటీ పోలీస్ యాక్ట్ అమలు... రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ) నుంచి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది మార్చి 01, 2025 ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని సిపి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.



రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపి సూచించారు.

# నేరాలు-దారుణాలు

## తారక రామారావు నగర్‌లో ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల పరిధిలోని తారక రామారావు నగర్ కి చెందిన షేక్ రఫీ అనే ఆటో డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మరణించాడు శనివారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిన రఫీ ఆదివారం తెల్లవారుజామున టీఆర్ నగర్లోని మీ సేవ కేంద్రం సమీపంలో షేక్ రఫీ మృతదేహాన్ని గుర్తించారు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామం నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను వేంపేట శివారులో శనివారం సాయంత్రం పట్టుకున్నట్లు సిఐ నిరంజన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా, దొంగ తనంగా ఇసుకను ట్రాక్టర్ పై మెట్పల్లికి తెచ్చుమండగా వేంపేట శివారులో అట్టి ట్రాక్టర్ ను ఆపి రెవెన్యూ సిబ్బందితో సహ పట్టుకొని పంచనామా రాసి ,తదుపరి చర్య నిమిత్తం పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అలాగే డ్రైవరు రాంబాబు , ట్రాక్టర్ యజమాని రోహిత్ లపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తము వారిని కోర్టుకు పంపించి ఇసుక ట్రాక్టర్ పై చర్య గురించి తహశీల్దార్ కార్యాలయంలో అప్పగించినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వేంపేట గ్రామ శివారులో ఆదివారం ఆర్టీసీ బస్ ఢీకొని జౌడి నర్సారెడ్డి(65)అనే రైతు అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. సిఐ కథనం ప్రకారం.. కోరుట్ల మండలంలోని ఏకీన్ పూర్ గ్రామానికి చెందిన నర్సారెడ్డి తన భార్య అనసూయతో కలిసి మోటార్ సైకిల్ పై మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామానికి తన బంధువుల వివాహ శుభకార్యానికి వెళ్లి వస్తుండగా.. వేంపేట గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగముగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి నర్సారెడ్డి ని ఢీకొనగా ..తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనసూయ కు తీవ్ర గాయాలు కాగా ఆమెను వెంటనే మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా.. అక్కడి వైద్యులు చూసి మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాదుకు తరలించారు. ఆర్టీసీ డ్రైవర్ రాకేష్ పరారీలో ఉన్నాట్లు, అతన్ని వెంటనే పట్టుకొని తగు చర్య నిమిత్తం కోర్టుకు పంపబడునని,ప్రమాద సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ పేర్కొన్నారు.

## అప్పుల బాధతో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనూరు గ్రామ శివారులో సుల్తానాబాద్ మండలంలోని అల్లిపురం గ్రామానికి చెందిన సిరికొండ సదయ్య తండ్రి పేరు ఓదెలు వయసు 43 సంవత్సరాలు కులం కుమ్మరి అను అతను అప్పుల బాధ భరించలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొలనూరులో జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుల్తానాబాద్ మండలం అల్లిపురం గ్రామస్తుడైన సిరికొండ సదయ్య అనే వ్యక్తి ఐదు సంవత్సరాల క్రితం రూపాయలు 10 లక్షలు అప్పుచేసి సెకండ్ హ్యాండ్ హార్వెస్టర్ కొన్నాడు సరిగా గిరాకీ లేక తరచూ రిపేర్ రావడం వల్ల చేసిన అప్పులు తీర్చలేక పోతున్నానే బాధతో జీవితంపై విరక్తి చెంది కొలనూరు గ్రామ శివారులో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య సిరికొండ రాజమణి భర్త పేరు సదయ్య వయసు 40 సంవత్సరాలు కులం కుమ్మరి ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు

## భారత్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మార్చి 2, ప్రభాతవార్త
నెక్కొండ మండల కేంద్రంలోని హైస్కూల్ సెంటర్లో భరత్ వెల్‌నెస్(ఫిజియోథెరఫీ) సెంటర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించి మన్ననలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, పట్టణ మైనార్టీ నాయకులు మహ్మద్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో ఆదివారం శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఆయుర్వేద శిబిరంలో ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బదాం రాజేందర్, డాక్టర్ ఎం.ఎ రఫీ, కైరోప్రాక్టర్ గంప నరేష్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు , సీనియర్ అడ్వకేట్ చెరుకుపల్లి రాజేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు బోగ రవికుమార్, జిల్లా అధ్యక్షులు ముక్క దాము, జిల్లా ఉపాధ్యక్షులు సంపెట మల్లయ్య, జిల్లా కార్యదర్శి తుమ్మనపల్లి మహేష్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ అడువాల ప్రభాకర్ , కోరుట్ల టౌన్ ఇంచార్జీ అడువాల స్వరూప, కటికె రాజ్ కిషన్,అడ్డగట్ల వెంకటేశం,చిట్రాల రాములు, సిహెచ్ నాగేందర్, రాజవరపు కృష్ణ , కటికె మోహన్ , అల్లె రవి , నల్ల శంకర్ , తోట రాజు , గొనె శ్రీహరి , కైరంకొండ రాజగంగాధర్ , గొనె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేసిన గొప్ప నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో
మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దిద్దిళ్ల శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజా సేవకు అంకితమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు సేవలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషిని కొనియాడుతూ, సమాజంలో మార్పుకు తీసుకురావడానికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శ్రీపాద రావు జీవిత ఆశయాలను కొనసాగించేందుకు మనందరం కృషి చేయాని అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, డీఎల్పిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో ఆదివారం శ్రీ వల్లభా చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఆయుర్వేద శిబిరంలో ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బదాం రాజేందర్, డాక్టర్ ఎం.ఎ రఫీ, కైరోప్రాక్టర్ గంప నరేష్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు , సీనియర్ అడ్వకేట్ చెరుకుపల్లి రాజేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు బోగ రవికుమార్, జిల్లా అధ్యక్షులు ముక్క దాము, జిల్లా ఉపాధ్యక్షులు సంపెట మల్లయ్య, జిల్లా కార్యదర్శి తుమ్మనపల్లి మహేష్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ అడువాల ప్రభాకర్ , కోరుట్ల టౌన్ ఇంచార్జీ ఆడువాల స్వరూప, కటికె రాజ్ కిషన్,అడ్లగట్ల వెంకటేశం,చిద్రాల రాములు, సిహెచ్ నాగేందర్, రాజవరపు కృష్ణ , కటికె మోహన్ , అల్లె రవి , నల్ల శంకర్ , తోట రాజు , గొనె శ్రీహరి , కైరంకొండ రాజగంగాధర్ , గొనె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మండలాల క్రికెట్ టోర్నీ విజేత లొత్తునుర్

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఐదు మండలాల క్రికెట్ టోర్నమెంట్ గొల్లపల్లి మండలంలోని లోత్తునూరు లో నిర్వహించగా విజేతగా లొత్తునూర్, రన్నర్గా ముత్తునూర్ జట్లు నిలిచాయి. గత నెలలో లోత్తునూరులో ప్రారంభమైన ఐదు మండలాల క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిశాయి. విజేతలకు ట్రోఫీతో పాటు 15 వేల ప్రైజ్ మనీ ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గొల్లపల్లి తాజా మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, ఆకుల సుమన్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుంటుకుల నర్సయ్య, బొమ్మగాని ప్రశాంత్, ఒరగంటి జాన్, ఆర్గనైజర్స్ భైరవేణి గంగాధర్, శివాజీ, చిరుత సిద్ధు, గొల్ల రాజేష్, బోనాల రాకేష్, గొల్ల శేఖర్,క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్

## బిజెపి నూతన కార్యవర్గం నియామకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వ్తేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల ప్రధాన కార్యదర్శిగా గోపు ప్రవీణ్ కుమార్,మండల ఉపాధ్యక్షులుగా పల్లికొండ నారాయణ,దానె తిరుపతి,మల్యాల రాజు గౌడ్ ,మండల కార్యదర్శిలుగా గుమ్మడి శ్రీనివాస్ ,చిందం కుమార్, గుంటి వంశీకృష్ణ ,మండల కార్యవర్గ సభ్యులుగా గుండెల్లి వేణు,గోగోజు అరుణ్ కుమార్,మూడారపు మహేందర్,బుర్ర వినోద్,కట్టా శ్రీధర్, మండల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గా పెద్దపల్లి మనోజ్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పక పాటించి ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు

## మెట్‌పల్లిలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,సాయి శ్రీనివాస హాస్పిటల్ లో బిజ్జరపు శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, ఎండి షాకీర్ లు వేర్వేరుగా జయంతి వేడుకలు నిర్వహించి,పాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన సేవలను కొనియాడారు.అలాగే ఎండి షాకీర్,బిజ్జరపు శ్రీనివాస్ లు పలు ఆసుపత్రిల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల లింగారెడ్డి, కొక్కు పురుషోత్తం,వాకిటి సత్యం రెడ్డి,ఖుతుబ్ పాషా,అందే మారుతి,కొమ్ముల చిన్నారెడ్డి,బుడుత సుదర్శన్, నూతుల రాజారెడ్డి,నాయిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్ పోర్టులో కొత్త నిబంధనలు 3023 అక్టోబర్ I కన్నా ముందు జన్మిస్తే నిబంధనలు

### – జనన ధృవీకరణ తప్పనిసరి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పాస్‌పోర్ట్ పొందేందుకు ప్రభుత్వం కొత్త నిబంధనలు రిలీజ్ చేసింది. ఈ నేపథ్యంలో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 1980 నాటి పాస్‌పోర్ట్ రూల్స్‌లో సవరణ చేసింది. పాస్‌పోర్ట్ దరఖాస్తు చేసుకున్న సమయంలో జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని కొత్త రూల్స్‌లో పేర్కొన్నారు.సవరించిన నిబంధనల ప్రకారం 2023, అక్టోబర్ 1 కన్నా ముందు జన్మించిన వాళ్లు.. బర్త్ సర్టిఫికేట్‌ను ప్రూఫ్‌గా ఇవ్వాలని పేర్కొన్నారు. మున్సిపాల్టీల్లో ఇచ్చే బర్త్ సర్టిఫికేట్లు లేదా, మెట్రికులేషన్, స్కూల్ సర్టిఫికేట్లు, లేదా ప్యాన్ కార్డ్, పీపీవో, ఎల్‌ఐసీ బీమా పాలసీ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది.ఇక 2023, అక్టోబర్ ఒకటో తేదీ తర్వాత జన్మించిన వారు మాత్రం.. రిజిస్ట్రార్ ఆఫ్ బర్త్స్ అండ్ డెత్స్ లేదా మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఇతర అధికారులు ఇచ్చే జనన ధ్రువీకరణ పత్రాలు సరిపోతాయని ఆ నోటిఫికేషన్‌లో తెలిపారు. దీంతో నూతనంగా పాస్పోర్టు తీసుకునేవారు తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్ తీసుకొని నిబంధన ప్రకారం అందజేస్తే పాస్పోర్టు పొందుతారు.

## మంథని నియోజక వర్గానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా శ్రీపాద రావు

గోదావరిఖని, ప్రభాతవార్త.



నిరుపేద కుటుంబంలో పుట్టి ఆ రోజుల్లో రాజకీయ ఆరంగేట్రం చేసి సర్పంచ్‌గా ఎన్నికై అంచెలంచెలుగా ఎదుగుతూ ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్ర సభాదిపతిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రానికి, మంథని నియోజక వర్గానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా చరిత్ర పుటలలో నిలిచిన వ్యక్తి మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్యర్యంలో స్థానిక బస్టాండు వద్ద గల శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హజరై శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కొలిపాక సుజాత మల్లయ్య, ఎండి.ముస్తాఫా, నాయిని ఓదెలు యాదవ్, కొప్పుల శంకర్, గడ్డం శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, దాసరి ఉమాదేవి సాంబమూర్తి, చుక్కల శ్రీనివాస్, దాసరి విజయ్, అల్లి శంకర్, బోయిని మల్లేష్ యాదవ్, కౌటం సతీష్, గుమ్మడి రవిపాల్, అశోక్, చొప్పరి శ్రీనివాస్, దొంతుల కిరణ్, లక్ష్మయ్య, నంది వెంకటేష్, పత్తెం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## నర్సారెడ్డి కుటుంబానికి ఘన నివాళి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకీన్పూర్‌కు చెందిన జవిడి నర్సారెడ్డి ఆది వారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా ఆయన గృహానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మృతదేహానికి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త:



శ్రీ సిద్ధి వినాయక మున్నూరు కాపు సంఘ సమావేశం కోరుట్లలోని సంఘ భవనంలో ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ శాశ్వత గౌరవ అధ్యక్షులుగా పాయికారి రవీందర్, అధ్యక్షునిగా అన్నం యాదగిరి, ఉపాధ్యక్షులుగా టేకుల నరేష్, చింతామణి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా తక్కురి భాస్కర్, సహాయ కార్యదర్శిగా కుంకలగుంట ప్రభాకర్, కోశాధికారిగా దావేరి పురుషోత్తం, కార్యవర్గ సభ్యులుగా సోవినవేని రాములు, సంగెపు శ్రీనివాస్, కూర దేవేందర్ ,పాము సాయిలు, గోనెల రాజశేఖర్, గంద్ర మహీదర్, గందె వినోద్,గంద్ర మల్లేశం, గౌరవ సలహాదారులుగా పుప్పాల ప్రభాకర్, తుంగూరి లక్ష్మీనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మాదిగ అమరులకు కొవ్వత్తుల నివాళి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎస్సీ వర్గీకరణ పోరులో ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో మాదిగ, మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కన్నూరి ధర్మేందర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని, వర్గీకరణకు మద్దతునిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్యాగమూర్తుల సాక్షిగా ఈ సందర్భంగా యావత్ మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రామగుండం కార్పొరేషన్ కన్వీనర్ ఇరుగురాళ్ల శివకుమార్, జిల్లా నాయకులు పల్లె బాపు మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, కొండల రాజేందర్ మాదిగ, ఈదునూరి కొమురయ్య మాదిగ, ఏలూరి రాంబాబు మాదిగ, కుడిదెల వెంకట్ మాదిగ తదితరులున్నారు.

## జగిత్యాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



జగిత్యాల పట్టణం లోని స్థానిక పద్మనాయక కళ్యాణ మంటపం లో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే మహిళలు ఆట పాటలతో సరదాగా గడిపారు., పోటీలలో గెలుపొందిన మహిళలకి, బాలికలు కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు సరళ ,హరిప్రియ, శ్రీలత మరియు సుమారు 250 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అలరించిన గుడ్ లక్ పార్టీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త .



.జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో మనసా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో "గుడ్ లక్ పార్టీ" పేరుతో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థులు సీనియర్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు స్కిట్స్, ప్రసంగాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించి అందరిని అలరించారు. కార్యక్రమం చివర్లో 10వ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, ఉపాధ్యాయులకు మరియు సీనియర్లుగా గౌరవించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వేడుకను మరింత అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజిత రావు తమ మాటల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తేజభరితమైన ఉపదేశం అందించి, వారికి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆశించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన 9వ తరగతి విద్యార్థులు, టీచర్లను పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు ,హరిచరణ్ రావు ,మోనిక రావు లు ప్రశంసించారు.

## అతిథి మహిళా అధ్యాపకురాలి కోసం దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ(అగ్రికల్చర్ ) సంబంధిత కళాశాల కోరుట్ల,అల్లమ్మయ్య గుట్ట నందు, ప్లాంట్ పాథాలజీ, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్, అనిమల్ హస్బెండ్రి సబ్జెక్టులు బోధించుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డా. జి. సుబ్బిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్ డిగ్రీ మరియు అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైనవారిని డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అర్హత, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు మార్చి 4వ తేదీన ఉదయం 10 గంటలకు నేరుగా కళాశాలకు వచ్చి డెమోకు హాజరు కావలసిందిగా పత్రికా ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్: 9959247652 ను

## పెన్షనర్లకు ప్రయోజన ఉత్తర్వుల సమాచారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

పెన్షనర్ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సందేహాలు నివృత్తి కి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. రూల్ 50(12)(బి)(i) జీ.ఓ.ఎమ్మెస్ .నెంబర్ . 335 ప్రకారం రిటైరైన ప్రభుత్వ ఉద్యోగి చట్టప్రకారం పెళ్ళి చేసుకుంటే ఆ మహిళ కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హురాలే రూల్50(10)(బి)(సి) జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.245 ప్రకారం ఒకవ్యక్తి రెండు ఫ్యామిలీ పెన్షన్లు పొందు సందర్భంలో రెండిటి మొత్తం రూ.27,830 కు పరిమితం చేయబడును. ..రూల్ 50(12)()బి) నోట్ 2(iii జీ.ఓ.ఎమ్మెం. నెంబర్.236 ప్రకారం రిటర్మెంట్ తదుపరి కలిగిన సంతానం కూడా ఫ్యామిలీ పెన్షన్ కు అర్హత కలిగి ఉంటారు. సర్క్యులర్ మెమో.నెంబర్..4027/బి/26/పెన్షన్ ı/87 ఫైనాన్స్ ప్రకారం మొదటి భార్య బ్రతికి ఉండగా ప్రభుత్వ అనుమతి లేకుండా మరో పెళ్ళి చేసుకుంటే, రెండవ భార్య కుటుంబ పెన్షనుకు అర్హురాలు కాదు. జీ.ఓ.ఎమ్మెస్.నెం బర్.20 ప్రకారం విడాకులు పొందినప్పటికీ ,విడిగా ఉంటున్నప్పటికీ భార్య, పిల్లలు కుటుంబ పెన్షన్ లో వాటకు అర్హులే..ప్రభుత్వోద్యోగుల కుటుంబ పెన్షన్ నిబంధనలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2019 నవంబర్ 25న తెచ్చిన జీవో 152ని ఇటీవల హైకోర్టు రద్దు చేసింది. ఈ జీవోను రాజ్యాంగ విరుద్ధంగా తేల్చింది. చట్టం ద్వారా తెచ్చిన నిబంధనలను కార్య నిర్వాహక ఉత్తర్వులు భర్తీ చేయజాలవని హైకోర్టు స్పష్టం చేసింది. 1980లో ఏపీ రివైజ్ పెన్షన్ రూల్స్ చట్టబద్ధమైనవని, ఇందులో వితంతు, విడాకులు తీసుకున్న కుమార్తెలు పెన్షన్ పొందే విషయంలో ఎలాంటి షరతులు విధించలేదని తెలిపింది. ఈ నిబంధనలను కార్య నిర్వాహక ఉత్తర్వుల ద్వారా మార్చడానికి వీల్లేదని పేర్కొంది. ..పదవీ విరమణ తరువాత ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ ఉద్యోగి వితంతు కుమార్తె, విడాకులు తీసుకున్న కుమార్తె కుటుంబ పెన్షన్ పొందేందుకు అనర్హులుగా చేయడం సరికాదంది. వారు కూడా కుటుంబ పెన్షన్ పొందేందుకు అర్హులని తేల్చి చెప్పింది. ..పెన్షన్ పొందడం జీవనోపాధి హక్కుతో పాటు జీవించే హక్కులో భాగమని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో చెప్పిందని హైకోర్టు గుర్తు చేసిందని హరి అశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

## స్కానింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె సమీపంలో ఆదివారం గ్లోబల్ స్కానింగ్ సెంటర్ ను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్కానింగ్ సెంటర్ మిషనరీ ని పరిశీలించి నిర్వాహకులు డాక్టర్ పావని రెడ్డి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో మాజీ జడ్పీ చైర్మన్ దావసంత సురేష్, మాజీ కౌన్సిలర్ మూసుకున్నారని రెడ్డి, ఐయమ్ ఏ అధ్యక్షులు గూడూరు హేమంత్ కార్యదర్శి ఆకుతోట శ్రీనివాసరెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ గురువారెడ్డి మల్లారెడ్డి, గోపాల్ రెడ్డి తదితర పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వధూవరులకు నేతల ఆశీర్వాదం

దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త

నూతన దంపతులను పలువురు నేతలు ఆశీర్వదించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్‌రావు- సావిత్రి దంపతుల కుమార్తె సాయిరసజ్ఞ అఖిల్ వివాహ వేడుకలు గిర్నిబావి జీబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు ఆశీర్వదించారు. అలాగే మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వది ంచారు. వీరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి తైక్వాండోపోటీల

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త



:జగిత్యాల పట్టణంలోని శుభమస్తు కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో కరీంనగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి మరియు జగిత్యాల జిల్లా నుండి దాదాపు 270 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ఈ పోటీలను సబ్ జూనియర్ మరి సీనియర్ విభాగంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా తైక్వాండో చైర్మన్ మంచాల కృష్ణ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మరియు జగిత్యాల పట్టణ రూరల్ సిఐ కృష్ణారెడ్డి గారు జగిత్యాల జిల్లా డివైస్ రవికుమార్ గారు తైకొండ స్టేట్ అబ్జర్వర్ శ్రీ జి వెంకటస్వామి గారు మరియు జిల్లా తైక్వాండో అధ్యక్షులు గంగారం గారు ఎండి యాసిన్ గారు చెట్టి పెళ్లి సుధాకర్ గారు శంకర్ శివకృష్ణ మరియు కరీంనగర్ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి సంతోష్ గారు మరియు సిరిసిల్ల జిల్లా సభ్యులు శ్రీధర్ శ్రీనివాస్ గారు పాల్గొన్నారని జగిత్యాల జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి గంద సంతోష్ గారు ఒక ప్రకటనలో తెలిపారు

## గౌడ సంఘం మీటింగ్ లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని నీర కేఫ్ లో గౌడ సంఘం మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీరా కేఫ్ టూరిజం డిపార్ట్మెంట్ నుండి తొడ్డి బోర్డుకి బదిలీ చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు "జి.రాజేశం గౌడ్" "వి.శ్రీనివాస్ గౌడ్" గౌడ్స్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) అధ్యక్షులు "బండి సాయిఅన్న" మాజీ శాసనసభాపతి "స్వామి గౌడ్" మాజీ శాసనసభ్యులు "సత్యనారాయణ గౌడ్" మరియు గౌడ సోదరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రులు హరీష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రులు తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ శ్రీజి. రాజేశం గౌడ్‌శ్రీ, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ శ్రీశ్రీమీర్ యూసుఫ్ అలీశ్రీశ్రీ తో కలిసి మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును హైదరాబాద్ లోని కోకాపేటలోని ఆయన నివాసంలో కలిసి మహా శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మార్పిఎస్ గార్లటౌన్ నూతనకమిటి ఎన్నిక

గార్ల, మార్చి2 ప్రభాతవార్త: ఎమ్మార్పిఎస్ గార్లటౌన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జీవంచిపల్లిలో బొడ్రాయిసెంటర్‌లో నిర్వహించిన ఎమ్మార్పిఎస్ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇన్‌చార్జి గుగ్గిళ్ళ వీరయ్యామాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. టౌన్‌అద్యక్షులు గద్దపాటి నరసింహారావుమాదిగ, ఉపాధ్యక్షులుగా సిరపంగి రంజిత్, ప్రధానకార్యదర్శిగా వడ్డేపల్లి మహేష్, అధికార ప్రతినిధిగా రంపే గిరివర్మ, ట్రెజరరీగా దుద్దెల పవన్, ప్రచార కార్యదర్శిగా వంగూరి అజయ్, వల్లపుదాసు చైతన్య, దేశపాక శ్రీకాంత్, ఆర్గనైజర్ దేశపాక సాయినాథ్, కోఆర్గనైజర్‌గా తిప్పారపు నాగరాజు, ఏర్పుల విజయ్, గౌరవసలహదారులు గిన్నారపు సీతారాములు,





జింకరవి, కత్తుల ప్రశాంత్, సలహదారులుగా మెరుగుక్రాంతి, పెద్దపంగి హనుమంతరావు, తర్రి శ్రీకాంత్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన అద్యక్షులుగా ఎన్నికైన గద్దపాటి నరసింహారావు మాట్లాడుతు ఎంపికకు సహకరించిన ఎమ్మార్పిఎస్ జాతీయనాయకులు గుగ్గిళ్ళ వీరయ్య, గార్ల,బయ్యారం మండలాల కన్వీనర్లు, జిల్లా నాయకులు గంటాశ్రీను, పోలేపాక ప్రవీణ్, జిల్లామహిళా నాయకురాలు కత్తుల రేణుక, రజియా, సావిత్రి, మంగలి స్వర్ణలత, చికూర్తి రవీందర్, పల్లెపంగు నాగరాజు, తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా సంఘం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తామని అన్నారు.

## కిసాన్‌పరివార్ సిఈఓను మర్యాద పూర్వకంగా కలిసిన మండల ఐజెయు

గార్ల, మార్చి2 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో 10వ తరగతి విద్యార్థినీలకు పరీక్షప్యాడులు, పెన్నులు పంపిణి చేయడానికి మండల కేంద్రానికి విచ్చేసిన కిసాన్ పరివార్ సిఈఓ వివేక్‌ను టిడబ్ల్యూజె ఐజెయు మండల అద్యక్షులు నేలం శ్రీనివాస్ ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఐజెయు జిల్లా అద్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పిలుపుమేరకు వివేక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు మండల అద్యక్షులు నేలం శ్రీనివాస్ ఈసందర్భంగా అన్నారు. జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, మండల నాయకులు తాళ్ళూరి కొండల్‌రావు, మాళోత్ శాంతికుమార్, కున్నమల్ల కృష్ణకుమార్, తరుణ్, జాన్‌ఖాన్, తదితరులున్నారు.

## ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎర్రబెల్లికే ఇవ్వాలి.

తొర్రూరు,మార్చి 02,ప్రభాతవార్త, రాష్ట్రంలో పదవీ ఆలం పూర్తి అవుతున్న నాలుగు ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల స్థానాలకు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు దక్కే రెండు స్థానాల్లో పార్టీ తరపున సీనియర్ నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఒక స్థానంలో అవకాశం ఇవ్వాలని ప్రము సామాజివేత్త,సాహితీవేత్త దొనికెన కుమారస్వామి కోరారు.రాజకీయాల్లో సొసైటీ చైర్మన్‌గా,ఎమ్మెల్యేగా,విప్ గా,ఎంపీగా,మంత్రిగా అపారమైన అనుభవం ఉండడమే కాకుండా కింగ్ మేకర్‌గా రాజకీయ చతురతతో చక్రం తిప్పి,సమయస్ఫూర్తితో చాకచక్యంగా ఎంతో మంది సాధారణ కార్యకర్తలను పెద్ద నాయకులుగా తయారు చేసి,వారికి పార్టీ పరమైన,రాజ్యాంగ పరమైన ఎన్నో ఉన్నత పదవులను ఇప్పించిన మహా నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశాన్ని కల్పిస్తే,సునాయాసంగా గెలిచి చూపించగలడని దొనికెన అన్నారు.శాసనసభలో బీఆర్ఎస్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం పరంగా తప్పకుండా ఒక్కఎమ్మెల్సీ దక్కుతుండగా,దయన్నకు అవకాశ: ఇస్తే బీఆర్ఎస్ మరొక ఎమ్మెల్సీ సీటును కూడా పొందవచ్చునని దొనికెన అభిప్రాయపడ్డారు.

## అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు,మార్చి 02,ప్రభావార్త,



అక్రమంగా భూమిని పట్ట చేసుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని రైతు ల్లపు వెంకన్న అధికారులను కోరారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండంలోని మాటేడు గ్రామానికి చెందిన రైతు వల్లపు వెంకన్న ఆదివారం మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు సంపాదించిన పన్నెండు ఎకరాలు అన్నదమ్ములకి ఐదు ఎకరాల భూమిని పంచగా మిగిలిన రెండు ఎకరాల భూమని తల్లిదండ్రుల పోషణ కొరకు ఇచ్చామని మిగిలిన భూమిని చెరి సమానంగా పంచుకున్నామని తెలిపారు.ఇరువూరు అన్నదమ్ములు తల్లిదండ్రులను బాగోగులను చూసుకోక పోవడంతో వారు వారికి సంబంధించిన రెండు ఎకరాల భూమిని,నాకు వచ్చిన ఐదు ఎకరాల భూమిని కూడా ఆరు సంవత్సరాల క్రితం హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి విక్రయించడం జిగింది మా తల్లిదండ్రులకు కేటాయించిన భూమిని2018,2019 సంవత్సరంలో వల్లపు సాయిలు అక్రమంగా తన పేరుపై పట్టా చేయించుకోవడం జరిగింది.ఈ విషయంపై పలుమార్లు స్థానిక తాహసిల్ధార్ దృష్టికి తీసుకువెళ్లిన కూడా అక్రమ పట్టాను తొలగించకపోవడంతో ఇప్పటివరకు వల్లపు సాయిలు పేరు పైనే పట్టా వస్తుంది.ఈ క్రమంలో తల్లిదండ్రుల భూమిని కొన్న వ్యక్తి భూమి చుట్టూ కనిలతో ఫెన్సింగ్ చేసుకోగా ఆ కనీలను వల్లపు సాయిలు విరగ కొట్టడంతో భూమిని కొన్నవారు స్థానిక పోలీస్ స్టేషన్లోఫిర్యాదు చేయగా,సాయిలు తప్పును ఒప్పుకొని భూమి నాది కాదని తిరిగి కనీలను అదే సాయిలు నాటించడం జరిగింది.గత కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి తన భూమిని తొర్రూరు పట్టణ కేంద్ధఆనికి చెందని కోటిరెడ్డికివిక్రయించగా తిరిగి సాయిలు నాపేరుపైన పట్టా ఉందన భూమిని కొనుగోలు చేసిన కొటిరెడ్డిపై దౌర్జన్యం చేస్తున్నాడు కావున సంబంధిత రెవెన్యూ అధికారులు భూమి లేకున్నా పట్టా ఉందని అమ్ముకున్న వారిపై నా కుటుంబంపై దాడి చేస్తున్న వల్లపు సాయిలు పై చట్టపరంగా చర్యలు తీసుకొని అతని పేరుపై ఉన్న అక్రమ పట్టాను తొలగించాలని అధికారులను కోరారు.

## ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా భరత్ చంద్రారెడ్డికి అవకాశం కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు సతీష్ గౌడ్

నరసింహుల పేటప్రభాతవార్త

మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డికి ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పొలోపేతం కోసం నిరంతరం కృషిచేసి మహబూబాబాద్ జిల్లాలో గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పార్లమెంట్ ఎన్నికలు గెలుపు కోసం కృషిచేసి కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న భరచంద్రారెడ్డికి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.

## ఆర్ఐఈ శిక్షణకు ఎంపికైన రాధారపు సునీత

మహబూబాబాద్ బ్యూరో,మార్చి2,ప్రభాతవార్త: మైసూర్, కర్ణాటకలోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రా భౌతికశాస్త్ర ఉపాధ్యా యులకు ఐదురోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మహబూబా బాద్ జిల్లాకేంద్రంలోని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు రాధారపు సునీత ఎంపికైయ్యారు. గత నెల 24 నుండి 28వరకు సెకండరీ స్థాయి తరగతులకు ప్రయోగాలు సులభరీతిలో నేర్పించేందుకు భౌతిక, జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ నిర్వహి ంచగా తెలంగాణ నుండి 10మంది జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎంపిక కాగా అందులో మహబూబాబాద్‌కు చెందిన రాధారపు సునీత ఒకరు.

## అసలే కోతి ఆపై కల్లు తాగితే..

చిన్నగూడూరు,మార్చి2,ప్రభాతవార్త: మండలకేంద్రంలో ఒ తాటిచెట్టుపైకి కోతి ఎక్కి కల్లు కుండలను వంచుకొని మరీ కల్లు సేవించిన దృశ్యం వార్త కెమెరాకు చిక్కింది. మాములుగానే కోతి ఒక అతి చంచలమైన జంతువు. అది కల్లు తాగితే దాని ప్రవర్తన అత్యంత విచిత్రంగా, విధ్వంసకరంగా ఉంటుంది. కోతికి అసలే చిలిపి చేష్టలు ఎక్కువ. కల్లు తాగిన తర్వాత ఆ మత్తులో అది కల్లు కుండలను మొత్తం తీసివేసి నానా హైరానా చేసింది. అసలే కోతి మళ్లీ అందులో కల్లు తాగితే దాని చేష్టలు చెప్పనక్కర్లేదు.

## సేవాలాల్ మహరాజ్ ఆలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్

### -డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

చిన్నగూడూరు,మార్చి2,ప్రభాతవార్త: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ శివారు నూతనంగా నిర్మించబడిన సేవాలాల్ మహరాజ్ ఆలయాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన ధర్మసోత్ వెంకన్న అక్కడే ఉన్న 36గుంటల ప్రభుత్వ భూమిని ఆలయానికి కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,మార్చి2,ప్రభాతవార్త: మాదిగ అమరవీరుల సందర్భంగా ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జినుక స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేదాసి మోహన్‌ల ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన వారికి ప్రత్యేకంగా నివాళులు అర్పించారు. వారి పోరాటం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల చొరవతో ఎస్సీ వర్గీకరణ సాద్యమైందన్నారు. అన్ని మాదిగ పల్లెల్లో సంబురాలు జరుపుకోవా లన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటీ జాతి అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలు అందరం పాటించాలని సూచించారు.

## ఘనంగా మాజీ స్పకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,మార్చి2,ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఆదివారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి తిరుపతిరావు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సిరిసిల్ల వార్త

## మాజీ స్పీకర్ దుద్దిల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు


ఇల్లంతకుంట, ప్రభాతవా



మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీపాదరావు మంథని నియోజకవర్గంలోని ధన్వాడ గ్రామ సర్పంచ్ గా రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టి 1983లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని పేర్కొన్నారు. మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికై అంచెలంచెలుగా ఎదిగి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి స్పీకర్ గా పని చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు . శ్రీపాదరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వినయ్, అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలపోచయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ రాజేశం, అల్లెపు రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి రాజు, ఒగ్గు రంజిత్, కుంటాల శేఖర్ ,యాస నిఖిల్, హరీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదింటి వివాహానికి టేకు మంచాల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవా



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామములో పేద కుటుంబానికి చెందిన బిగుళ్ళ లక్ష్మి ఆశయ్య కూతురు రవళి రాజు వివాహానికి బిటి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి ఆదివారం టేకు మంచాలు అందించారు. దాదాపు పది వేల రూపాయల విలువ చేసే వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు చుక్క రమేష్, కూస నరేష్, కముటం దశరథం, బండారి రాజు, బోయిని రంజిత్ , దొంతి స్వామి, బిగుళ్ళ శేఖర్ ఉన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైకుంఠ రథం వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవా

మండలములోని గాలిపెల్లి గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆదివారం రెడ్డి సంఘానికి వైకుంఠ రథం వితరణ చేశారు .దాదాపు 2లక్షల 50 వేల విలువ గల వైకుంఠ రథం వితరణ చేశారు ఈ సందర్భం గా రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు సంఘ సభ్యుల అభ్యున్నతికి రెడ్డి సంక్షేమ సంఘం కృషి చేస్తుందని సూచించారు. ముఖ్య అతిథులుగా మల్లుగారి రవీందర్ రెడ్డి,సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, చంద్రా రెడ్డి,మాధవ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,ధనుంజయ్ రెడ్డి,మధూకర్ రెడ్డి జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.



## గంగ భవాని ఆలయ నిర్మాణానికి భూమి పూజ

..తంగళ్ళపల్లి,మార్చి 2,ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలోని రాముల గుట్ట వద్ద గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమం హాజరైన అతిథులు మాట్లాడుతూ గంగమ్మ ఆలయాన్ని అత్యంత సుందరంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మించాలని అన్నారు. గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ విషయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన అతిథులను గంగపుత్ర సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పుర్మాని మంజుల రామ్ లింగారెడ్డి,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరల్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,మాజీ సర్పంచ్ లు గణప శివజ్యోతి,ముడారి పోచయ్య,ఫిషరీస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సందిరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మాల్ యాదగిరి, నాయకులు మహేందర్,మహిపాల్ రెడ్డి,రాగి పల్లి రఘుపతి రెడ్డి,గణప మదన్ రెడ్డి,రాగి పల్లి ప్రతాప్ రెడ్డి,కడారి రామ్ రెడ్డి,తంగళ్ళపల్లి దేవయ్య,తంగళ్ళపల్లి రాజు, గంగపుత్ర సంఘ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కేటీఆర్

### కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ కాలనీ బిఆర్ఎస్ నేతలు

తంగలపల్లి,మార్చి 2 ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు చిలుక రఘువర్మ గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెంద చిలుక రఘువర్మ కుటుంబానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ 2 లక్షల ఆర్థిక సాయం అందజేసి,అతని భార్యకి ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్ కు,సహకరించిన జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,మాజీ ఎంపీపీ మానస రాజు, మండల అధ్యక్షులు గజాబింకర్ రాజన్న,మాజీ ఎంపీటీసీ చిలివేరి ప్రసూనా నర్సయ్య లకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాలలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నాలను అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో మిలిటెంట్ల పోరాటం చేయాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపునిచ్చారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. షమీమ్ అక్తర్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదు, మాలల్ని అణిచివేసే కుట్రలే జరుగుతున్నాయని ఆరోపించారు. మందకృష్ణ మాదిగ కు భయపడే గడువు పొడిగించి మాదిగ, మాల ఉపకులాల మధ్య చిచ్చు పెడుతున్నారని మాలలు ప్రత్యక్ష యుద్ధనికి భయటకు రావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత ప్రయత్నాలను అడ్డుకోవడానికి సిద్ధంగా ఉండాలి ప్రతి ఒక్కరూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. మన హక్కులు సాధించుకునే వరకు ఉద్యమాన్ని ఉద్రిక్తంగా చేయాలని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా అశాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలని అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వాలు చేసిన కుట్రలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాటానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు.

## సృష్టి వైజ్ఞానిక ప్రదర్శన లో దమ్మన్నపేట విద్యార్థులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రూరల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రయాస్ వారి ఆద్వర్యం లో ఐఐటీ హైదరాబాద్ నందు ఫిబ్రవరి 24 న ఆన్లైన్ లో నిర్వహించిన "సృష్టి వైజ్ఞానిక ప్రదర్శన2025 లో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శనలో విజేతలుగా నిలిచారు. రాష్ట్ర నలుమూలల నుండి 135 జట్లు తమ ఆవిష్కరనలను రిజిస్టర్ చేసుకోగా, అందునుండి 35 అత్యుత్తమ ఆవిష్కరణలు ఎంపిక చేసి మార్చ్ 1న ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ లో ప్రదర్శించారు. 35 ఆవిష్కరణల నుండి తిరిగి అత్యున్నత పది ఆవిష్కరణలు ఎంపికచేయగా, దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థులు సుప్రియ, శ్రీ చైత్ర, మధుప్రియ లు తయారు చేసిన స్మార్ట్ వాష్ బేసిన్ అనే ఆవిష్కరణ, ద్వితీయ స్థానంలో, విశాల్, హర్షవర్ధన్, తరుణ్, మధు లు తయారు చేసిన జంతు మృత దేహాలను తీసే ట్రాలీ అనే ఆవిష్కరణ, 8వ స్థానంలో నిలిచింది. మే లో నిర్వహించబోయే "ఫ్యూచర్ ఇన్నోవేషన్ ఫెయిర్" కు వారు ఎంపికయ్యారు. ఎంపికైన వీరిని ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, రూరల్ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్లు అభినందనలు తెలుపగా, ఐఐటీ ప్రొఫెసర్లు, హిమబిందు, షాహిద్ లు జ్ఞాపికను అందజేశారు. చక్కటి ప్రదర్శన నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వైజ్ఞానిక ప్రదర్శలో పాఠశాలను ముందు వరుసలో నిలిపినందుకు విద్యార్థులను మరియు గైడ్ ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ ను జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్రావు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పల్లె స్నేహలతోపాటు ఉపాద్యబృందం విద్యార్థులను అభినందించారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవాడలో గల గౌతమ్ మోడల్ స్కూల్ లో జాతీయ సైన్స్ డే (వైజ్ఞానిక ప్రదర్శన) కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ టి అరుంధతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పాఠశాల విద్యార్థులతోపాటు పోషకులు కూడా హాజరయ్యారు ఈ సందర్భంగా పోషకులు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడం ఎంతో ఆనందించదగిన విషయమని ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో నిర్వహిస్తూ విద్యార్థులను ప్రతిభవంతులుగా గౌతమ్ మోడల్ స్కూల్ చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. అరుంధతి ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్: సృజన హై స్కూల్ ఇన్చార్జ్: హేమలత ప్రైమరీ ఇంచార్జ్: గీతాంజలి మరియు ఐ సి బ్యాచ్ ఇంచార్జ్: రఫిక్ పాల్గొన్నారు



# శాసనమండలి ఎమ్మెల్సీ గెలుపులపై తీవ్ర ఉత్కంఠ

### నేడే కౌంటింగ్

ప్రభాతవార్త ఎలిగేడు:





ఉమ్మడి మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీకి, టీచర్ ఎమ్మెల్సీకి ఫిబ్రవరి 27న జరిగిన ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటమి ఉత్కంఠ కొనసాగుతుంది సోమవారం జరిగే లెక్కింపులో ఏ అభ్యర్థికి గెలుపు వర్తిస్తుందో ఉత్కంఠ భరితంగా మారింది కాంగ్రెస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి బిజెపి నుండి అంజిరెడ్డి బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి ప్రసన్న కుమార్ గౌడ్ పోటీలో ఉండగా అన్ని పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం శాయశక్తుల ప్రయత్నాలు చేశాయి అధికార పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి నా గెలుపు నల్లేరు మీద నడకే అన్నట్లు కాంగ్రెస్ వర్గాలు ధీమాగా ఉన్నాయి నరేంద్ర మోడీ హవాతో బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తాడని బిజెపి వర్గాలు ధీమాగా బీఎస్పీ నుండి పోటీ చేసిన ప్రసన్న కుమార్ గౌడ్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రుల సమస్యల కోసం కృషి చేస్తానని విస్తృత ప్రచారం చేసుకోవడంతో పాటు రెండు పార్టీలు అగ్రవర్ణ అభ్యర్థులకు టికెట్ ఇవ్వడంతో బీసీ బిడ్డగా నన్ను ఆదరిస్తారని నమ్మకంతో ఉన్నారు అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాల వారీగా పట్టభద్రుల పేర్లు తీసుకొని ప్రచారం నిర్వహించారు చాప కింద నీరులా ప్రచారం చేశారు బీసీ బిడ్డ ఉన్నత విద్యావంతుడు ప్రసన్న కుమార్ గౌడు కు బీసీలు ఓట్లు వేస్తే విజయ అవకాశాలు ఉంటాయని విశ్లేషకుల మాట నేడు జరిగే ఓట్ల లెక్కింపులో ఎవరిని అదృష్టం వరిస్తుందో వేచి చూడవలసింది

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ఓదెల ప్రభాతవార్త:




ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం బిగ్ టివి ఆధ్వర్యంలో ప్రతిమ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బిగ్ టివి ఆధ్వర్యంలో సుమారు 200 కు పైగా మెగా వైద్య శిబిరాలను నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లోనీ పేదలకు కార్పొరేట్ వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారికి వివిధ రకాల అవసరమైన చస్రా చి కిత్సలను ఉచితంగా చేసి , ఉచితంగా మందులు వైద్య శిబిరం ద్వారా అందించడం హర్షించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు ప్రతిమ ఆసుపత్రి సౌజన్యంతో ఓదెల మండలంలోని కొన్ని గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించాలని మిగతా గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యాన్ని డాక్టర్లను ప్రత్యేకంగా కోరినారు వైద్య శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకొని బిపి షుగర్ కండ్లు ఇతర వైద్య పరీక్షలు చేయించుకోవాలని పేషెంట్లకు వైద్యులు చెప్పిన సలహాలను పాటించాలని వారన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేస్తూ పేషెంట్లకు ఉచితంగా మందులు ఇస్తున్న ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యని, డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఉచిత వైద్య గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో శిబిరానికి విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచులు ఆకుల మహేందర్, డాక్టర్ డి రాజయ్య, అంకం రమేష్, పడాల రాజు,మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొ్నరయ్య, ప్రతిమ హాస్పిటల్ డాక్టర్లకు నికిత ,నరోత్తం, మేఘన, సాయికుమార్, రమేష్, ఐశ్వర్య, నాయకులు బొంగోని శ్రీనివాస్ గౌడ్ ,రెడ్డి రజనీకాంత్,రాగిడి రవీందర్ రెడ్డి, వంగ శ్రీనివాస్,నిర్ల శ్రీనివాస్, కంకణాల భాస్కర్ రెడ్డి, గోలి లింగారెడ్డి, బిజెపి నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్, ఎస్ఎంఎస్ చైర్మన్ మాచర్ల మోనిక, ఐలయ్య, చంద్రారెడ్డి,మరియు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం దులికట్ట గ్రామంలో యాస్వాడపల్లి మున్నూరు కాపు సంఘం కులస్తులు ఆదివారం పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు 40 మంది పున్నూరు కాపు కులస్తుల మహిళలు నెత్తిమీద బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మ దేవాలయానికి వెళ్లి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి పోచమ్మ తల్లికి పసుపు కుంకుమ సమర్పించి మా పిల్లాపాపలను గొడ్డు గోదాలను వరి పంటలను చల్లగా చూడాలి తల్లి అని మొక్కుల్ని చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పెంచాల సంపత్ ఉపాధ్యక్షుడు అట్టపెల్లి నరసయ్య కోశాధికారి చౌదరి తిరుపతి సభ్యులు సుమన్ గౌరవాధ్యక్షుడు కనకయ్య లతోపాటు సంఘ సభ్యులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు



## కన్నుల పండుగగా శ్రీ రావుల మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున కన్నుల పండుగగా శ్రీ రావుల మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం ప్రతి సంవత్సరం శివరాత్రి వారం నిర్వహిస్తారని యాదవ సంఘం నాయకులు తెలిపారు.అనంతరం ఒగ్గు కళాకారులచే నృత్య ప్రదర్శనలు చేశారు.శ్రీ రావుల మల్లికార్జున స్వామిని పలువురు నాయకులు దర్శించుకుని,తమ మొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ధారబోయిన నరసింహా యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు కొమ్మ ఐలయ్య,ఉపాధ్యక్షులు మెండె రాజయ్య,మల్లెత్తుల కనకయ్య, అవుల ఐలయ్య,క్యాషియర్ మారం వెంకటరమణ,బాణాల కొమురయ్య, ఆంజనేయులు, నరసయ్య,మల్లేశం,సతీష్,యాదవ సంఘం నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీపాదరావు ఆశయాల సాధనకు కృషి చేయాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నే తఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శ్రీపాదరావు 88 వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన గొప్ప నాయకుడు శ్రీపాదరావు అని కొనియాడారు. రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాదరావు నిలువుటద్దమన్నారు. ఉమ్మడి ఏపీ శాసనసభ స్పీకర్ గా పనిచేసి ఆ పదవికే వన్నె తీసుకువచ్చారని , అన్ని వర్గాల ప్రజల నాయకునిగా, అజాతశత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీపాదరావు రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య , పన్నాల రాములు, ముస్తాల రవీందర్, చిలుక సతీష్, మేకల పోశం, కుమార్ కిషోర్, పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం

### -ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథనిరూరల్ ప్రభాతవార్త:




రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలనలో విద్యా ర్థులు మరింత బలో పేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాత్రి మంథని కాకతీయ స్కూల్ వార్షికోత్స వంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. కార్పొరేట్ కళాశాలలకు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉండే విధంగా విద్యార్థులకు విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాలు సైతం ఇంగ్లీష్ మీడియం క్లాసులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు సిబ్బందికి హెల్త్ కార్డులు మంజూరు చేసే విషయం పరిశీలనలో ఉందన్నారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి, డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి తో పాటు కాకతీయ పాఠశాలల ఫౌండర్స్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# అల్ఫోర్స్ లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని, చాలా కీలకంగా వ్యవహరిస్తూన్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం రేకుర్తిలోని స్వాగత్ ఫంక్షన్ హాల్ అల్ఫోర్స్ వావిలాలపల్లి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రారంభానికి ముందు సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులు ,ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. ఎంతో మంది మహానుభావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి, అవలంభించిన విధానాలను చాలా బాగా అమలుపర్చి ఉత్తమంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న రోజులు చాలా మధుర జ్ఞాపకాలను మిగిలుస్తాయని వారు అన్నారు. ప్రత్యేకంగా విద్యార్థులకు లక్ష్యాలను సాధించే విదానాలను సమగ్రంగా సముచితంగా తెలియపర్చాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా సవాళ్ళతో కూడుకున్నదని, అంతటి సవాళ్ళను సులభంగా ఎదురుకునేటట్టు సందేశాలను ఇస్తున్నామని ప్రత్యేకంగా విద్యార్థులకు వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ పారితోషికాలను అందజేస్తున్నామని వివరించారు.విద్యార్థులకు విద్యతో పాటు చదువులు చదవాలని ఆశయాల సాధనతో "ఉన్నత చదువులు ఉన్నత ఆశయాలను నెరవేరుస్తాయని" విద్యార్థులకు సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా విద్యను అందించినందుకు,ఎప్పటికప్పుడు మార్గదర్శకం చేసిన విద్యాసంస్థల అధినేత డా ని నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎనభై ఎనిమిదవ జయంతిని పురస్కరించుకుని నగరంలోని రంగినేని గార్డెన్స్ లో ఘనంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ఆదివారం నిర్వహించారు.టోర్నమెంట్ కమిటీ చైర్మన్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ నియోజక వర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మేడిపల్లి సత్యం మాట్లాడుతూ శ్రీపాద రావు అజాత శత్రువు అని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారని వారి ఆశయాలను మంత్రి శ్రీధర్ బాబు కొనసాగిస్తున్నారని సూర్య చంద్రులున్నంత వరకు ప్రజలు వారిని మరచిపోరని అన్నారు.శ్రీపాద రావు జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి, కరాటే చీఫ్ ఆర్గనైజర్లు వసంత్ కుమార్ కు సురభి వేణు గోపాల్ కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్,ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆర్ష మల్లేశం, నగేష్ ముదిరాజ్,ఆకారపు భాస్కర్ రెడ్డి,దన్న సింగ్,సుదర్శన్,బొబ్బిలి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ వివాహానికి బిజెపి కార్యకర్తల ఆర్థిక సహాయం..రూ.15,516 రూపాయల అందజేత..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన ముక్కెర అనిత వివాహం ఆదివారం జరిగింది. పెళ్లికూతురు అనిత తల్లిదండ్రులు చిన్నతనంలోనే



కోల్పోయింది. నిరుపేద కుటుంబం కావడంతో అనిత వివాహానికి బిజెపి కార్యకర్తలు సహకారంతో మండల నాయకులు అందరూ కలిసి ఆర్థిక సహాయంగా రూ. 15.516 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేసి ఆడబిడ్డ వివాహానికి అండగా నిలిచారు. వివాహ వేడుకల్లో బిజెపి నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ కోల లక్ష్మి వీరేశం, రంగపేట బిజెపి కార్యకర్తలు మర్రి అంజి, మారం సంపత్,పోలవేణి రాజు, ముక్కెర అనిల్, మారం రాజేందర్, మారం హరీష్, నాగుల అంజి,అంతగిరి శేఖర్ పాల్గొన్నారు.

# కెటిఆర్ మాట్లాడిన మాటలు శుద్ధ అబద్ధం....

**- మల్కపేట రిజర్వాయర్ పెండింగ్ బకాయిలు ll కోట్లు విడుదల చేశాం**

**- రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :**

కెటిఆర్ మాట్లాడిన మాటలు శుద్ధ అబద్ధమని అమావాస్య పున్నమికి ఒకసారి వచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేయడం జరుగుతుందని ఆయన మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం కెటిఆర్ విమర్శలపై ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పడవుబడ్డ మల్కపేట ప్రాజెక్టు నుంచి మీ నియోజకవర్గంలో ఎల్లారెడ్డిపేటకు 0.2 టీఎంసీలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని కాలేశ్వరం ఉండి ఉంటే కెసిఆర్ నీళ్ల వదిలిపెడుతుండే దేవుని గుట్ట వరకు నీళ్లు పోతుండే అని కేటీఆర్ మాట్లాడిన మాట శుద్ధ అబద్ధమని ఆరోపించారు. బిఆర్ఎస్ హయాంలో మల్కపేట రిజర్వాయర్ నుండి చుక్క నీరు దేవుని గుట్ట వరకు కాదు కదా కింది వరకు కూడా విడుదల చేయలేదని తెలిపారు. మీ హయంలో మల్కపేట్ రిజర్వాయర్ పనులు చేసినా వారికి 11 కొట్లు బకాయిలు పెడితే తమ ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. చిల్లి గవ్వ ఇవ్వకుంటే మోటార్లు ఆన్ చేయమంటే వాళ్లను మేము డబ్బు ఇప్పించే ఏర్పాటు చేసి మంత్రితో మాట్లాడి నీళ్ల ఏర్పాటు చేశామని పెర్కొన్నారు. మాకు రైతుల పై చిత్త శుద్ధి ఉందని కేటీఆర్ ఏదో శుభకార్యానికి వచ్చి రైతులతో మాట్లాడి రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. తాము చిరు వ్యాపారులకు వ్యతిరేకం కాదని

టీ స్టాల్ విషయంలో కేటీఆర్ బొమ్మ ఉంటే ఎన్నికల కోడ్ సమయంలో మీరు తప్పు అనాల్సింది పోయి దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఎలక్షన్ కోడ్ సమయంలో మహనీయుల విగ్రహాల కు కూడా ముసుగు వేస్తున్నారని గుర్తు చేశారు. మీ హయాంలో 2000 ఎకరాల ప్రభుత్వ భూములు అప్పనంగా దోచిపెడితే వాటిని తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరుగుతుందని పట్నంలో నేను దోచుకుంటా పల్లెల్లో మీరు దోచుకోండి అన్న చందాన కేటీఆర్ మాట్లాడిన తీరు ఉందని ఆరోపించారు. కెసిఆర్ అంటే మీరు కాళేశ్వరం అంటున్నారు కానీ అది కుళేశ్వర్‌రావు అయ్యిందని పర్రె పగిలిన కాళేశ్వరం నుంచి నీరు ఇవ్వమంటున్న మీరు అది పర్రె పడ్డదని ఒప్పుకున్నట్లే కదా అన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు ఢిల్లీ నుంచి ఇప్పుడు ప్రాజెక్టులో చుక్క నీరు కూడా ఆపదని చెప్పారని

ఒకవేళ నీటిని ఆపే ప్రయత్నం చేస్తే డ్యాం మొత్తం కూల్ పోతుందని అధికారులు చెప్పడంతో నింపలేదని స్పష్టం చేశారు. ఆ ప్రాజెక్టులోని నీళ్ళు సముద్రంలో కలిసింది మీ మూలంగానేనని

కాళేశ్వరం చుక్క నీరు వాడకుండా అనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతో 1.50 వేల మెట్రిక్ టన్నుల వడ్లను వానాకాలంలో రైతులు పండించారని ప్రభుత్వ విప్ తెలిపారు.

అప్పర్ మానేరుకు అర టీఎంసీ నీటిని విడుదల చేయడం జరిగిందని 10,11,12 ప్యాకేజ్ ద్వారా చెరువులకు నీటిని నింపడం జరిగిందన్నారు. కేటీఆర్ హైదరాబాద్ వెళ్లేటప్పుడు ఒకసారి జిల్లెల్ల ప్రాంతంలో ఆగి చూడు చెరువులకు నీరు వస్తున్నాయని ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో రైతులకు మొదటి దశలో 0.2 టీఎంసి నీటిని విడుదల చేశామని మళ్లీ ఈరోజు సాయంత్రం మంత్రులతో , ఈఎన్ సి, అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. 25 లక్షల రైతు కుటుంబాల ఏకకాలంలో రుణమాఫీ చేసామని

రైతులకు రుణ మాఫీ చేసినా ప్రభుత్వం తమదేన్నారు.

మొదటి సంవత్సరంలో రైతులకు సుమారు 55 వేల కోట్లు వివిధ రూపాలలో అందజేయడం జరిగిందని మీలాగా రైతుల వద్ద కొనుగోలు విషయంలో 44 కిలోలు జోకి రైతులను దోపిడీ చేయలేదన్నారు. గతంలో మీరు వేములవాడ ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి రైతులు రోడ్లు ఎక్కాక నిరు విడుదల చేసేవారని

మేము రైతులపై చిత్తశుద్ధితో రైతులు రోడ్లు ఎక్కక ముందే నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. పదో ప్యాకేజ్ 11 ప్యాకేజ్ చేసుకున్నారని కానీ మీ నిర్వాహకం వల్లే ప్యాకేజ్ 9 ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు.

మీ బామ్మర్ది మీ నాన్న వాళ్ళ ప్రాజెక్టులకు నీళ్ల తీసుకువెళ్తున్నారని మీ నిర్లక్ష్యంతో పడవు పడ్డ ప్రాజెక్టులను మేము పూర్తి చేస్తున్నామని తెలిపారు. మీ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు మీరు బిల్లు చెల్లించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని

సింగసముద్రంలోకి నీటిని తీసుకెళ్లి అక్కడినుండి మోటార్లతో అప్పార్ మానేరుకు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలేశ్వరాన్ని ఏటీఎంగా మార్చుకున్నారని ఆది శ్రీనివాస్ ఆరోపించారు.



# 4న డిపిఓ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
పంచాయతీ కార్మికుల దశల వారి ఆందోళన పోరాటాలకు రాష్ట్ర కమిటీ పిలుపు కార్యక్రమం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆదివారం పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జమ్మికుంట మండల కమిటీ సమావేశం ఎండిగా రవీందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. మార్చి 4వ తేదీన జిల్లా డిపిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అలాగే మార్చి 6న నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం జరిగిన జమ్మికుంట మండల కమిటీ సమావేశంలో ఈ కార్యక్రమాల జయప్రదానికి కార్మికులందరు కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు



ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, చాలీచాలని వేతనాలతో రూ. 9500 కుటుంబాలు ఎలా పోషించుకుంటారని, ఇప్పటికైనా పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరి వారిగా పనులు చేపించాలని, ప్రమాదవశాత్తు డ్యూటీలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం అందించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అనేక సంవత్సరాల తరబడి పోరాడుతున్న ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పితే పంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశల వారి ఆందోళన పోరాటాలకు దిగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల ఉపాధ్యక్షులు గరిగంటి రవి, కోశాధికారి మ్యాకమల్ల రాము, దొడ్డె శ్రీనివాస్, లద్దునూరి సంపత్, అలీమా పరశురాములు మొగిలి, ఉమా, మానస, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.




## ఆడబిడ్డ పెళ్లికి అండగా పద్మశాలి సంఘం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ కు చెందిన చందనాల చిరంజీవి – కోమల దంపతుల కుమార్తె దీక్షిత వివాహానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచింది. ఆదివారం వివాహ వేడుకలకు హాజరైన పద్మశాలి కుల సంఘ పెద్దలు పోపా రాష్ట్ర అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్ చేతుల మీదుగా పది వేల రూపాయల ఆర్థిక సాయం పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందజేసి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, పద్మశాలి సంఘం నాయకులు వావిలాల మురళి, వెల్డి కుమార్, ఆడెపు శ్రీకాంత్, పులికంటి ప్రభాకర్, కనుకుంట్ల శ్రీనివాస్, ఆడెపు సురేష్, కుల బాంధవులు పాల్గొన్నారు.

# జమ్మికుంట అవోపా నూతన అధ్యక్షుడిగా అకినపల్లి శ్రీనివాస్ ఎన్నిక

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలో ఆదివారం అవోపా సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు కెఆర్వి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవోపా రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే రెండు సంవత్సరాలకు గాను నూతన అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో స్థానిక అవోపా నాయకుల, సభ్యుల అభిప్రాయం మేరకు ఆకినపెల్లి శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.



ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రెండు సంవత్సరాలకు అధ్యక్షులుగా ఎన్నుకున్న అవోపా నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో అవోపా సంఘ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు గంజి స్వరాజ్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ నారాయణ, జోనల్ ట్రెజరర్ బచ్చు రమేష్, కరీంనగర్ జిల్లా అవోపా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, జమ్మికుంట అవోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో న్యాయం కోరుతున్న కానిపర్తి గ్రామస్తులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలంలోని కానిపర్తి గ్రామంలోని నివాసితులు ఇందిరమ్మ గృహాలకు లబ్ధిదారుల జాబితాలో అవకతవకలపై ఆరోపణలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎంపిడివో గుండె బాబు పర్యవేక్షణలో తయారు చేసిన ఈ జాబితాలో పేద కుటుంబాలకు అర్హులు కాకుండా సంపన్న వ్యక్తుల పేర్లు ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. ఎంపిడివో ఈ జాబితాను తిరిగి పరిశీలించాలని, ప్రభుత్వ పథకం యొక్క ప్రయోజనాలు, నిజమైన అవసరమైన ప్రజలకు చేరుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ నాయకులు, అధికారులు, పేదలకు ప్రయోజనా లను తిరస్కరించడంలో ధనవంతులకు అనుకూలంగా ఉన్నా రని ఆరోపిస్తున్నారు. అవకతవకలు ప్రభుత్వ పథకాలను న్యాయంగా, పారదర్శకంగాఅమలుచేయాలనిఅధికారులనుగ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ఆస్తి పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలి

## -- కమిషనర్ సమ్మయ్య

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపాలిటీకి బకాయి పడ్డ ఆస్తి పన్ను వెంటనే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రంలోని 126 మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను వసూలులో హుజురాబాద్ మున్సిపల్ ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఇప్పటి వరకు



2.30 కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని, మరొక పది శాతం ఆస్తి పన్ను వసూలైతే రాష్ట్రంలోనే మన మున్సిపాలిటి ప్రథమ స్థానం పొందుతుందని అన్నారు. 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసిన మున్సిపాలిటికి ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కింద సుమారు రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందని, వాటి సహాయంతో హుజురాబాద్ మున్సిపల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని ఆయన తెలిపారు. మున్సిపల్ ఉద్యోగులు ఆస్తి పన్ను 100 శాతం వసూలు కోసం శ్రమ పడుతున్నారని, ప్రజలు కూడా సహకరించి తోడ్పడాలని ఆయన కోరారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు...

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు 88వ జయంతిని వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో శ్రీపాదరావు జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెం సారంగపాణి, మదన్ రావు, మాజీ ఐఎన్టియుసి నాయకులు లింగంపల్లి లింగారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల రమేష్, దొడ్డ నవీన్, పంజాల అజయ్ గౌడ్, రాజు, రమేష్, సుధాకర్, అనిల్, కమలాకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు సీనియర్ క్రీడాకారుల ఎంపిక

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
ఈనెల 16 నుండి 18 వరకు హుజురాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ లో పాల్గొనే సీనియర్ క్రీడాకారులను ఆదివారం హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా నుండి 40 మంది క్రీడాకారులు ఎంపిక కోసం రాగ వారిలో 18 మందిని జిల్లా టీం కోసం జిల్లా హాకీ క్లబ్ కార్యదర్శి సర్దార్



సురేందేర్ సింగ్ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ శాశ్వత అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి గణిశెట్టి ఉమా మహేశ్వర్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, సీనియర్ హాకీ క్రీడాకారులు గుద్దేల్లుల సమ్మయ్య, పితటి సాధుల శ్యాం, బొడిగే తిరుపతి, కోచ్ తిరునహరి శ్రీనివాస్, వినయ్, విక్రమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6 నుండి ఎస్ఎస్సి ప్రీ ఫైనల్ పరీక్షలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
ఈనెల 6వ తేది నుండి 15వ తేది వరకు ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ తెలిపారు. 6వ తేది గురువారం తెలుగు, 7వ తేది శుక్రవారం హిందీ, 10వ తేది సోమవారం ఆంగ్లము, 11వ తేది మంగళవారం గణిత శాస్త్రము, 12వ తేది బుధవారం భౌతిక శాస్త్రము, 13వ తేది గురువారం జీవశాస్త్రము, 15వ తేది శనివారం సాంఘిక శాస్త్రము పరీక్షలు జరుగునని ఆయన తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 12.15 నుండి 3.15 నిమిషముల వరకు జరుగునని, పరీక్ష పత్రాలను ఎమ్మార్సీ భవనం నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకుని వెళ్లాలని ఆయన కోరారు.

# నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాదరావు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుదిల్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ చదివి వినిపించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైస్ఓ సురేష్, డిఈఓ మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు శ్రీపాద రావు

### ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు జయంతి వేడుకలను గోదావరిఖని పోచమ్మ మైదానంలో కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టిపిసిసి కార్యదర్శి కాల్వ లింగస్వామి, మున్సిపల్ అధ్యక్షులు బొంతల రాజేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. అనంతరం 100 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాద రావు సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా, స్పీకర్‌గా ఎదిగి తెలుగుదేశం హావాలో 1994లో ఎమ్మెల్యేగా ఆయన సత్తా చాటారని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించిన గొప్ప వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని ఓదెలు యాదవ్, దాసరి విజయ్, చుక్కల శ్రీనివాస్, సాంబమూర్తి, రాచకొండ వెంకటేశ్వర్లు, గుమ్మడి రవి, అల్లి



శంకర్, ఉమాదేవి చొప్పరి శ్రీనివాస్, దొంతుల కిరణ్, విజయ్, లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ముస్కె రవి కుమార్, తౌటం సతీష్, జవ్వాజి శ్రీనివాస్, తాజ్ బాబా, పాండు రంగరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులను, ఆదివాసీలను హత మారుస్తోన్న కేంద్రం

### పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని, వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టు, డిఫెన్స్ పోర్స్ నాయకులు రాజేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరారు. ఛత్తీస్‌ఘడ్ దండ కారణ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ కగార్‌లో మావోయిస్టుల నెపంతో చంపేసిన ఆదివాసి కుటుంబాలకు రెండు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జిని నియమించి న్యాయ విచారణ జరిపించాలని, రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు నారా వినోద్, బొడ్డుపల్లి రవి, లక్ష్మణ్, ప్రజాకవి, సామాజిక కార్యకర్త, ఏలేశ్వరం వెంకటేశ్, రైతు కూలీ సంఘం వెలుతురు సదానందం, జి.రాములు, పార్వతక్క, సమతా సైనిక నాయకులు చీమల ఆనంద్, కమ్మగిరి శ్రీకాంత్, ఆదివాసి సంఘం నాయకులు సోయం జనార్ధన్, నేతకాని సంఘం నాయకులు కామెర ప్రకాష్, కుమ్మరి మల్లేష్, మేర సంఘం నాయకులు గూడూరి లవన్ కుమార్, బీసీ ఆజాద్ సంఘం నాయకులు శ్రావణ్, సింగరేణి కార్మికులు అక్కపెల్లి మహేందర్, రైతు సంఘం నాయకులు గొట్టే లింగన్న, నరేష్, మల్లన్న, స్వామి తదితరులున్నారు.

# ఘనంగా అంబేద్కర్ జ్ఞాన మాల

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వెంకట్రావుపల్లి మాజీ ఎంపిటిసి శనిగరం లత తిరుపతి, మాజీ కార్పొరేటర్ శంకర్ నాయక్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్, రామగిరి రమేష్, బొచ్చు శంకర్, బాలంకూస్, రామగిరి మహేష్, శీలారపు సది, ఎం.కుమార స్వామి, కనకం సదానందం,



వీరారెడ్డి, దశరథం, దుర్గాప్రసాద్, తాజ్, సదానందం తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల కో- ఆర్డినేటర్ వివాహ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అంతర్గాం, పాలకుర్తి మండలాల కో ఆర్డినేటర్ గాదె సుధాకర్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం వారికి పలువురు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఆగ్గి భూమేష్, కుమ్మరికుంట మల్లేష్, సామల కుమార్, ఇలవేణి సంతోష్, ఆకుల రాము, కందుకూరి గణేష్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## ఎనలేని సేవలు చేసిన మాజీ స్పీకర్ శ్రీపాదరావు

**-సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

**-జిఎం కార్యాలయంలో శ్రీపాద రావు జయంతి వేడుకలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రాష్ట్ర, మంథని నియోజక వర్గ ప్రజల కోసం మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు ఎనలేని సేవలు చేశారని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 90వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెకటయ్య పాల్గొని ఉద్యోగులతో కలిసి శ్రీపాద రావు చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మార్చి 2, 1935న ధన్వాడలో జన్మించిన దుద్దిల్ల శ్రీపాద రావు ప్రజలతో మమేకమై సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్‌గా సమర్ధవంతంగా పని చేశారని అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి, తద్వారా సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కూడా తండ్రికి తగ్గ తనయుడుగా, అజాత శత్రువుగా ఉంటూ అందరి మన్ననలను పొందుతూ రాష్ట్రంలో కీలక మంత్రి పదవి నిర్వహిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్, జిఎం ఆఫీసు సిబ్బంది తదితరులున్నారు.

## ఐఎన్‌టియుసి జిల్లా సెక్రటరీగా సాంబారి రాజేష్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఐఎన్‌టియుసి జిల్లా సెక్రటరీగా యైటింక్లయిన్ కాలనీకి చెందిన సాంబారి రాజేష్ నియమితులయ్యారు. గోదావరిఖనిలో ఐఎన్‌టియుసి జనరల్ బాడీ సమావేశం కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని నియమించారు. ఈ కమిటీలో ఐఎన్‌టియుసి జిల్లా సెక్రటరీగా సాంబారి రాజేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం సాంబారి రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం తిరుపతి, జిల్లా ప్రెసిడెంట్ వడ్డెపల్లి దాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతను సమర్ధ వంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## గీతాంజలి డీజీ స్కూల్‌లో వీడ్కోల వేడుకలు

నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త

పట్టణంలోని గీతాంజలి డిజీ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులు ఫేర్వెల్‌డే సెలబ్రేషన్స్ 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేసినట్లు గీతాంజలి డీసీ స్కూల్ ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతాంజలి డీజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడాలన్నారు. పదిలో ఉత్తమ జీపీఏను సాధించి తమ ఉన్నత విద్యలో క్రమశిక్షణతో ముందుకు వెళ్లడం ద్వారా తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతాంజలి డీజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, విజయ, గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, శివాని పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రాహుల్‌లు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## శివ కేశవ ఆలయంలో సహస్ర పారాయణాలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయ బ్రహ్మోత్సవాలలో బాగంగాసాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె లావణ్య ఆధ్వర్యంలో లలితా సహస్ర, శివచాలీసా, హనుమాన్ చాలీసా పారాయణములు సేవా సమితి బృందం పారాయు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజు ఆలయ ఆవరణలో తిరిగే షామియాలో పాల్గొని అనంతరం శివునికి పుష్పాభిషేకం లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు జనగామ సత్యనారాయణ, సింహాచలం మురళి, రాఘువులు సేవా సమితి బృందాని అభినందించి ఆశీర్వదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దండె రమాదేవి, దండె జమున, కొత్తూరి స్వతంత్ర భారతి, సిరిపురం సుజాత,దూస శారద,అరుణ, కొంజర్ల లీలా, దండె కావ్య, సిరిపురం లక్ష్మి, మంద విజయ గుర్రం విజయలక్ష్మి, చంద్రకళ, రమా, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసిపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గు చేటు



గోదావరిఖని, ప్రభాతవార్త,

ఏఐటీయుసి బాధ్యతగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుంటే కొన్ని కార్మిక సంఘాలు ఏఐటీయుసిపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గు చేటని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు వద్దని, సింగరేణి భవన్‌లో కుర్చుని యాజమాన్యం సంకలో చేరి, కార్మికులకు ద్రోహం చేసిన కొన్ని కార్మిక సంఘాలకు ఏఐటీయుసిపై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అధ్యక్షతన జరిగిన ఆర్జీ 1 బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో ఏడవ సారి జరిగిన ఎన్నికల్లో ఏఐటీయుసి గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత యాజమాన్యంకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే స్ట్రక్చర్, సి అండ్ ఎండి స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని ఏఐటీయుసి లేఖ రాయడం జరిగిందని వారు పేర్కొన్నారు. యాజమాన్యం పది నెలల తర్వాత సెప్టెంబర్ 2024లో గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగిందని, నవంబర్ 28న కొత్తగూడెంలో డైరెక్టర్ పా స్థాయి సమావేశంలో కార్మికుల పెండిరగ్ సమస్యలపై అవగాహన కుదిరిందని, వాటిపై ఉత్తర్వులు రావాల్సిన అవసరం ఉందని, ఇంకా కొన్ని సమస్యలను సి అండ్ ఎండి స్థాయి సమావేశంలో మాట్లాడాల్సిన అవసరం ఉందని, అందుకోసం ఏఐటీయుసి డిసెంబర్ 2024లో యాజమాన్యంకు ప్రధాన డిమాండ్‌లపై లేఖ రాయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, సి అండ్ ఎండి పదవీ కాలం పొడిగింపు, ఇద్దరు డైరెక్టర్‌ల నియామకం వల్ల జనవరి, ఫిబ్రవరి నెలల్లో సి అండ్ ఎండి స్థాయి సమావేశం జరుగలేదని వారు పేర్కొన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు వద్దన్న కార్మిక సంఘాలకు ఏఐటీయుసిపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదని వారు పేర్కొన్నారు. సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏఐటీయుసిపై చౌకబారు విమర్శలు చేస్తే కార్మికులు తగిన బుద్ది చెబుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచ్ సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఏఐటీయుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, నాయిని శంకర్, సదా మల్లేష్, బి.సంతోష్, కుక్కల శ్రీనివాస్, కన్నం లక్ష్మీనారాయణ, టి.మల్లయ్య, మాటేటి శంకర్, పర్లపల్లి రామస్వామి, గుంపుల కుమారస్వామి, కలువల జగన్, చిలుముల రాజయ్య, కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9వ తేదిన జరిగే పద్మశాలి మహా సభలను విజయవంతం చేయాలి



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఈనెల 9వ తేదిన హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజేంద్రము అన్నారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవనంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి మహాసభలకు ఇంటికొక్కరు హాజరు కావాలని, సభలను విజయవంతం చేయడం ద్వారా పద్మశాలి ఐక్యతను చాటాలని అన్నారు. పద్మశాలీల హక్కులను సాధించుకోవాలని, చట్ట ప్రకారం పద్మశాలిల వాటా పొందడానికి ఐక్య పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు వొడ్నాల రామకృష్ణ, తౌటం సంపత్, గంజి జయవర్ధన్, సబ్బని శివాజీ, మంచికట్ల వెంకట్రాజం, దాసరి రమేష్, ఆడెపు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి పలువురి రాక



బోయినిపల్లి, ప్రభాత వార్త:

గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో కొత్త జైపాల్ రెడ్డి - శ్వేత ల నూతన గృహ ప్రవేశం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అనుముల భాస్కర్, మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మండల మాజీ జెడ్పిటిసి కొనకటి లచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, గుంటి శంకర్, అనుముల శ్రీకాంత్, పెంతల బాల్ రెడ్డి, చెంచు సంపత్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘానికి 25 డప్పుల పంపిణీ



బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో తుడి లచ్చన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘానికి 25 డప్పుల పంపిణీ చేయడం జరిగింది. ఇందుకు గ్రామ ప్రజలు, అంబేద్కర్ సంఘం నాయకులు తుడి లచ్చన్న కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... లచ్చన్న సామాజిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తారని, ఆపదలో అండగా నిలిచి ఎంతో మందికి సాయం చేసే గుణంకలవాడని కొనియాడారు. వారి మంచి మనసుతో ఇంకా ఎంతో మందికి సాయం చేసి ప్రజల ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

## యూత్ కాంగ్రెస్ బలోపేతంపై ఫోకస్

వడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త:

గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ బలోపేతంపై మండల యూత్ కమిటీ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే సగం గ్రామాల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపులో యూత్ కాంగ్రెస్ ప్రధాన భూమిక వహించాలని ఉద్దేశంతో కమిటీలను వేస్తున్నారు. అన్ని గ్రామాల్లో కమిటీలను వేసి యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరచనున్నట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ తెలిపారు.

## ప్రేమకు అడ్డు వస్తుందని ప్రియురాలి తల్లిపై దాడి చేసిన ప్రేమోన్మాది

రామడుగు ప్రభాతవార్త,

మండల పరిధిలోని వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లిలోతమ ప్రేమకు అడ్డొస్తుందనే కారణంగా ప్రియురాలి తల్లి చామంతిపై దాడి చేసి గొంతు పిసికి చంపడానికి ప్రయత్నం చేశాడు ఒక ప్రేమోన్మాది. సుద్దాలపల్లి గ్రామానికి చెందిన దూట రాజ్‌కుమార్, జాడి సుస్మిత అనే యువతితో కొంతకాలంగా ప్రేమ కొనసాగిస్తున్నారు ఇది గమనించి కూతురైన సుష్మితను మందలించిన తల్లి చామంతి. పక్షవాతంతో మంచం పట్టిన తండ్రి పరిస్థితి వివరించి కూతురు మనసు మార్చడానికి తల్లి చామంతి తన ప్రయత్నాలను చేసింది. ఈ నేపథ్యంలో తన ప్రియురాలు తల్లి చామంతి తమ ప్రేమకు అడ్డు వస్తుందనే నెపంతో ఎలాగైనా తనను చంపాలనే కసితో బహిరంగంగానే చామంతిని తీవ్రంగా కొట్టి గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశారు ప్రేమికుడైన రాజకుమార్ స్థానికులు రాజ కుమార్‌ను అడ్డుకోవడంతో ప్రాణాపాయం నుంచి బాధితురాలు బయటపడింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. రాజ్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు

## నేడు నారాయపూర్ రిజర్వాయర్ నుండి మోతే వాగుకు నీటి విడుదల

రామడుగు ప్రభాతవార్త,

రామడుగు మండల పరిధిలోని మోతె వాగు పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్నిమండల కాంగ్రెస్ అధ్యక్షులు జవాజి హరీష్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రైతులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల్లో నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి మోతె వాగులోకి నీటిని విడుదల చేసి, పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని ఆదేశించారు. మోతె వాగులోకి నీటి విడుదల వల్ల మండలంలోని రామడుగు, కొరటపల్లి, గోలిరామయ్యపల్లి, మోతె, కొక్కెరకుంట, వన్నారం గ్రామాల రైతులకు పంట చేతికి అందివస్తున్న సమయాన చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నీటి విడుదలకు సహకరించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కు మోతె పరివాహక ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలిపారు

## అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా రేండ్ల గంగరాజు



బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా రేండ్ల గంగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ట్రాక్టర్ యూనియన్ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఉపాధ్యక్షుడిగా చేపూరి లచ్చయ్య, విలాసాగర్ వెంకటేష్, గోగురి తిరుపతి రెడ్డి, క్యాషియర్ చేపూరి మహేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజు, సంయుక్త కార్యదర్శి గోదల మనోహర్ లను నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మున్నూరు కాపు సేవా సంఘం అధ్యక్షులు బుర్ర రాజు శాలువాతో సన్మానించారు.

# ప్రశ్నించే గొంతులపై యోగి ప్రభుత్వం కుట్రలు

## భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్

కొనరావుపేట, ప్రభాతవార్త:



ప్రశ్నించే గొంతులు లేకుండా దళిత, మైనార్టీ నాయకులను టార్గెట్ చేసి వారిని అంతం చేయాలని యోగి ప్రభుత్వం కుట్రలు పన్నుతు లందని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఉత్తర ప్రదేశ్ మాథురు జిల్లాలో పర్యటిస్తున్న భీమ్ ఆర్మీ చీఫ్, నాగీన ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్‌పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ల దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. ఉత్తర రాష్ట్రాలలో కుల వివక్ష, అణిచివేతకు, అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న టువంటి చంద్రశేఖర్ ఆజాద్‌ను ఎదుర్కొనలేక కొంతమంది గుండాలు అతనిపై దాడికి సిద్ధపడుతున్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దళిత, గిరిజనుల, మైనార్టీ పక్షాన ఉద్యమిస్తున్న తీరు, ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూడలేక అక్కడి యోగి ప్రభుత్వం భౌతిక దాడులు చేస్తున్నారని అన్నారు. గతంలో కూడా అతనిపై దుండగులు కాల్పులు జరిపిన ఇంత వరకు కూడా వారిని పట్టుకోలేదని అన్నారు. చంద్ర శేఖర్ ఆజాద్‌కు పూర్తి స్థాయిలో భద్రతా కల్పించడంలో యోగి ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. వెంటనే యోగి ప్రభుత్వం స్పందించి దాడికి పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంశీ, సాయి, కుమార్, శ్రీకాంత్, అర్జున్, వెంకటేష్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త



## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

చందుర్తి మార్చి2, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ బాబు యువసేన జిల్లా అధ్యక్షులు భీమరాజు కనకరాజు ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు సేవలను కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, ముదిగంపల్లి కిషన్ చిన్నవేణి రవి, దొంతుల మహిపాల్ రెడ్డి, నాయిని గంగాధర్, రామిడి నరేష్, బొద్దు రాజయ్య, భీమరాజు ఆనందం, రాజయ్య, మెరుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని అడ్వలపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన భూపాలపల్లి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు అజ్మీర సమ్మయ్య నాయక్ పుత్రిక రచన -పృథ్వీ రాజ్ నాయక్ వివాహ వేడుకలలో మరియు కిషన్ రావు పల్లి గ్రామంలో సంధ్యారాణి - ప్రశాంత్ మరియు మల్లారం గ్రామంలో సుంకు రామన్న పటేల్ పుత్రిక హర్షిత పటేల్ - పవన్ కుమార్ పటేల్ వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పాల్గొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధన్వాడలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గ ప్రాంతానికి శ్రీపాదరావు కృషి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, బోడ నరేష్, శ్రీకాంత్ గౌడ్, చీకట్ల వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన అనయ

కాటారం, మార్చి 2, ప్రభాతవార్త

తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ ఛాంపియన్ షిప్ కోసం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు హైదరాబాద్లోని జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో రామిళ్ల అనయ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 3వ స్థానంలో బ్రాంచ్ మెడలన గెలుచుకున్నట్లు తెలిపారు. ఈనెల 17న గుంటూరులో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా కోచ్లు డి.శ్రీనివాస్, అభిషేక్లు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాస్టర్ గేమ్ ఫెడరేషన్ అధ్యక్షులు రామారావు, తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ హైదరాబాద్ పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త



మండలం లోని కొయ్యూరు సెంటర్ లో ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీ పాద రావు 88వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపతిరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయ కులు, కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాద రావు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్లడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చారని తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీను బాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జయశంకర్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దండు రమేష్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అయితే రాజిరెడ్డి, మాజీ జడ్పిటిసి అయితే కోమల, మండల్ యూత్ అధ్యక్షులు గద్దం క్రాంతి , జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మండల్ మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సీనియర్ నాయకులు తాడిచర్ల గ్రామ అధ్యక్షుడు ఇందారపు చంద్రయ్య, లకావత్ సురేందర్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

చందుర్తి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



పదవి విరమణ పొందిన అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయుసి నాయకులు అన్నారు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన అంగన్వాడి ఆయా మూడపల్లి దేవమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అంద జేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల కు రూ. 2 లక్షలు, ఆయాకు లక్ష ఇవ్వాలన్నారు. పదవి విరమణ పొందిన బెనిఫిట్స్ అందించడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయన్నారు. పెన్షన్, ఈపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ఆయాలను, అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు లింగంపల్లి. సుమలత, లలిత, పుష్ప, భాగ్య, మల్లవ్వ, బాగ్యలక్ష్మి, భూదవ్వ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు

నెక్కొండ, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన మెర్గు మల్లయ్య హైమావతి దంపతుల కుమార్తె నవ్యశ్రీ శ్రీకాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను నర్సంపేట పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి ఆశీర్వదించారు. ఆయనతో పాటు నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, పొలిశెట్టి భానుప్రకాష్, ఆవుల శ్రీనివాస్, మెర్గు విజయ్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, నెక్కొండ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, దీక్షకుంట్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెర్గు కుమారస్వామి, పులి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విలువలకు నిలువుటద్దం శ్రీపాద రావు

**-రాజకీయ విలువలకు నిలువుటద్దం శ్రీపాద రావు**
**- ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు**

ముత్తారం, ప్రభాతవార్త.





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు రాజకీయ విలువలకు నిలువుటద్దమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను ముత్తారం మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కేశనపల్లి గ్రామం వద్ద గల శ్రీపాద రావు విగ్రహానికి మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీపాద రావు అజాతశత్రువని, అందరివాడని అన్నారు. స్పీకర్‌గా శ్రీపాద రావు రాష్ట్రంతోపాటు మంథని నియోజక వర్గ ప్రజల కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి మార్గంలో తనయునిగా నడుస్తూ మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందు నిలుపుతున్నారని అన్నారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, బీసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మహిళా కాంగ్రెస్ మం డల అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, నాయకులు కోల విజయ్ గౌడ్, దాసరి చంద్రమౌళి గౌడ్, గంగుల రాజలింగు, తూటి రఫీ, బియ్యాని శివ కుమార్ తదితరులున్నారు. అదేవిధంగా ముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాద రావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎంపిడిఓ సురేష్ శ్రీపాద రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



మంథని వార్త

## కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన ముత్తారం విద్యార్థినీలు

ముత్తారం, ప్రభాతవార్త.





మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ముత్తారం మండలానికి చెందిన విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. ముత్తారం మండలానికి చెందిన ఎం.అంజలి, ఆర్.చందన, కె.హర్షిత బంగారు పతకాలను, ఆర .శ్రావణి, ఎ.సౌజన్య, జె.సంరక్షిత సిల్వర్ పతకాలను, జి.శ్రీవాణి బ్రాంజ్ పతకాన్ని సాధించారు. అదేవిధంగా కుమితి విభాగంలో ఎస్.వర్షిణి గోల్డ్, డి.నవ్యశ్రీ, ఎస్.వర్షిని, ఎం.సాత్విక, ఎల్.దీక్ష సిల్వర్, డి.సౌమ్య, ఎస్.ఐశ్వర్య, వి.అక్షిత, ఎం.సంకీర్తన, కె.అనుశ్రీ బ్రాంచ్ పతకాలను సాధించారు. ప్రతిభ కనబరిచిన వీరు ఈ నెల 9న గచ్చిబౌలి స్టేడియంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మాస్టర్ మల్యాల రామస్వామి తెలిపారు.

## డేంజర్ జోన్‌లో తవ్వకాల ఆపాలి

### భూనిర్వాసితుల ఫిర్యాదు

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి కేవలం 500 మీటర్ల పరిధిలో తవ్వకాలు చేపట్టడంపై భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. తాడిచెర్ల కాపురం భూ ఉపరితల గనులలో సర్వం కోల్పోయి డేంజర్ జోన్ లో బతుకుతున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోగా శనివారం అర్ధరాత్రి ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇండ్ల పక్కనే తవ్వకాలు చేపట్టడానికి స్థానిక బొగ్గు గనుల నిర్వహించే ఏఎమ్మార్ సంస్థ ప్రయత్నించడంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం సమితి అధ్యక్షుడు కేసారపు రవి ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. డేంజర్ జోన్ లోని ఇండ్లకు కేవలం 500 దూరంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి సంస్థ ప్రయత్నించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటికే బ్లాస్టింగ్ వలన దెబ్బతిన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలు ఇంటి పక్కనే మట్టిని దంపు చేస్తే తినే ఆహార పదార్థాలు సైతం దుమ్ము ధూళి మట్టితో నిండిపోతాయని వర్షాకాల సమయంలో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జెన్కో డేంజర్ జోన్ లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.ఏఎమ్ఆర్ సంస్థ తిరిగి ఇలాంటి ప్రయత్నాలు చేస్తే తీవ్ర పోరాటం తప్పదని భూ నిర్వాసితులు హెచ్చరించారు.

## ఎడ్లపల్లిలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

మల్హర్ రావు, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించి మహానేతగా ఎదిగిన శ్రీపాదరావు ను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని, నిత్యం ప్రజాసేవకే పరితపించిన శ్రీపాదరావు ప్రజల కోసమే ప్రాణాలు వదిలారని ఆయన అన్నారు.తండ్రి స్ఫూర్తితో పనిచేస్తూ మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ఐటీ , పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శ్రీను బాబుల నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని డాక్టర్ సమ్మయ్య అన్నారు.

సీనియర్ నాయకులు బత్తుల తిరుపతి,తొగరి శంకర్, బాలాజీ రాజేందర్, అక్కిన వేణి మాంతయ్య, జోడు చంద్రయ్య, కామ వెంకటేశ్వరరావు, వావిలాల బాపు, మంథని లచ్చయ్య, ఎక్స్ వార్డ్ మెంబర్ మెరుగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు మంథని రాజ్ కుమార్, మద్దెల రాజబాబు, ఎండి సిరాజు, బూత్ కమిటీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ లక్ష్మీరాజం, యూత్ నాయకులు చింతకింది సుదీర్ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ముదిరాజ్ యువతను చైతన్యపరచనమే మెపా లక్ష్యం

చెన్నారావు పేట, మార్చి 2, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన ముదిరాజ్ యువతను చైతన్యపరచడమే మెపా లక్ష్యమని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని లింగగిరి గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన పల్లె పల్లె మెపా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పల్లె పల్లెకు మెపాను విస్తరించి ముదిరాజ్‌లలో విద్య ఉద్యోగ సాధికారత గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని, రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్‌లను చైతన్య పరచడమే మెపా లక్ష్యమని అందులో భాగంగానే లింగగిరి గ్రామానికి రావడం జరిగిందని భవిష్యత్‌లో ప్రతి గ్రామాన్ని సందర్శిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, నిరటి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి తాడెం వినయ్, స్థానిక లింగగిరి గ్రామ కుల పెద్ద మనిషి తాడెం రామచంద్రు, సాదబోయిన అశోక్, సొసైటీ అధ్యక్షులు సాదబోయిన రాజు, సభ్యులు కుక్కల రామచంద్రు, దాసరి రాజు, దాసరి కట్టమల్లు, దాసరి నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులకు నేతల ఆశీర్వాదం

దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త

నూతన దంపతులను పలువురు నేతలు ఆశీర్వదించారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు- సావిత్రి దంపతుల కుమార్తె సాయిరసజ్ఞ అఖిల్ వివాహ వేడుకలు గిర్నిబావి జీబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు ఆశీర్వదించారు. అలాగే మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. వీరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 2, ప్రభాతవార్త

చెన్నారావు పేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో అనువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే పట్టుదలతో లక్ష్యం పెట్టుకొని ముందుకెళ్లాలని, తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుందన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా వ్యక్తిత్వ వికాస నైపుణ్యం సంబంధించిన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సదాకర్, రవి, మహేందర్, సూరిబాబు, మౌలాల్, నల్లతీగల యాకయ్య, రాము, అర్జున్, షరీఫ్, రాజేందర్, సురేష్, సాయిబాబు, జగదీష్, యాకుబ్, శంకర్, అశోక్, రమేష్, మంజుల, పావని, రమ్య, మీనా తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటిని విడుదల చేసిన అధికారులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రైతులు సాగనీరు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్న తీరుని చూసి ఇటీవల చాలామంది రైతులు సాగునీటి విడుదల చేయాలని తమ ఆవేదన వ్యక్తం చేసిన విషయం విధితమే కాగా రెండు రోజులుగా అధికారులు శ్రమించి పంటల కోసం సాగు నీటిని విడుదల చేస్తున్నారు,మండలంలోని పలు గ్రామాల రైతుల పంటలకు రంగధాముని పల్లి చెరువు నుండి డి 83/ఏ కెనాల్ నుండి ఎండపల్లి సబ్ స్టేషన్ వరకు సాగు నీరు అందాయని రైతులు తెలిపారు కాగా కెనాల్ ద్వారా వచ్చే సాగునీటికి అవకాశం ఉన్న రైతులు నీటిని వృధా చేయకుండా, వినియోగించుకోవాలని తన పంటలకు అవసరమైన పరిమాణంలో ఉన్న నీటిని మాత్రమే తీసుకొని, వృధా చేయకుండా ముఖ్యంగా చివరి ఆయకట్టు రైతులకు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టి రైతులకు సహకరించాలని , కోరుతున్నారు, కాగా సాగునీటిని విడుదల చేయడం పట్ల ప్రజాప్రతినిధులకు అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# శ్రీపాద రావు చేసిన సేవలు చిరస్మరణీయం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి–ప్రభాతవార్త:





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శ్రీపాద రావు 88 వ జయంతి వేడుకల్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి లక్ష్మణ్ కుమార్ హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీపాదరావు సర్పంచ్ స్థాయి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్ స్థాయి వరకు ఎదిగారని, నిరుపేదల కష్టాలను తన కష్టాలుగా భావించే వారని పేర్కొన్నారు. నిరుపేదల గుండెల్లో ఆయన చిర కాలం నిలిచిపోతారని కొని యాడారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి , గోవింద మాంబల కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్ , వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్ ,జక్కు రవీందర్, అప్పం తిరుపతి, సుముక్ పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06 పదవ తరగతి చదివిన వారంతా ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఇటీవల మృతి చెందిన మిత్రుడు మారం రఘుపతి కుటుంబానికి పదవ తరగతి మిత్ర బృందం వారు 31 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,ప్రశాంత్, నాగరాజు, ఉమాదేవి మరియు విద్యా ర్థులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో ఆదివారం జగిత్యాలకు చెందిన ఓం శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో వైద్యురాలు గడ్డం మృదుల రెడ్డి సుమారు 200 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి , మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదరు వైద్యురాలును గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యులు , స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఒడ్డేటి నరేష్, ఆర్ఎంపీ వైద్యులు రెంటం శంకర్, గ్రామానికి చెందిన నాయకులు లక్ష్మణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో మండలంలో దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి ధర్మారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు కొవ్వొత్తులతో నివాళి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూరు రైల్వేగేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్యా యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కి.శే దుద్ధిల్లా శ్రీపాద రావు జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకున్నారు ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రీపద రావు బ్రతికి ఉన్నన్ని రోజులు పెదప్రజల కొరకు ఎంతగానో కృషి చేసారని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టంసుఖలలో పాలుపంచుకుంటూ ప్రజాసేవలోనే మరణించాడు అని ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గట్టు సమ్మయ్య, పల్లపు కొమురయ్య , కర్క మోహన్ రెడ్డి,ఆసరి వెంకటేష్, అమ్ముల శంకర్, మేరా శంకరయ్య, గుండేటి సాగర్,గడ్డం రత్నం,బండి ఐలయ్య,పెండెం శ్రీనివాస్ పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# ధర్మపురి వార్త

## పేద యువతి వివాహానికి ప్రభుత్వ విప్ సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన ఓ పేద యువతి వివాహానికి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ. 10 వేలు సాయం అందించారు. బూరుగుపల్లి గ్రామానికి చెందిన అంతర్పుల శైలజ వివాహం ఓ యువకుడుతో ఆదివారం నిర్వహించగా శైలజ తల్లిదండ్రులు పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మణ్ కుమార్ తమ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వివాహానికి హాజరయ్యి తన వంతుగా రూ. 10 వేలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చైలుముల లక్ష్మణ్, జక్కు రవీందర్, అప్పం తిరుపతి, మొగిలి శివ, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

గొల్లపల్లి ప్రభాతవార్త :



నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహనికి గోల్లపల్లి ఏ ఏం సి చైర్మన్ భీమ సంతోష్, గ్రామస్తులు కలిసి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటకు చెందిన బుర్ర వెంకన్న,వజ్రవ్వ లది నిరుపేద కుటుంబం కాగా వీరి పెద్ద కుమార్తె వివాహం ఈనెల ఆరవ తేదీన జరగనుండగా నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వీరి ఆర్థిక పరిస్థితి గమనించిన ఏ ఏం సి చైర్మన్ సంతోష్ 5 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. వారికి ఆర్థిక సహకారం అందించాలని గ్రామస్తులకు తెలుపగా స్పందించిన గ్రామస్తులు దుర్గం మల్లేశం పది వేలు,కళ్లెం రాజన్న ,దుర్గం చంద్రయ్య గౌడ్ లు రెండు వేలు,గొట్టి పలుకుల తిరుపతి, మిట్టపల్లి రమేష్, కుడుకల గంగరాజం,బండారి సత్తన్న,బండారి మహేష్, గర్వందుల లచ్చన్న, ఒక వెయ్యి చొప్పున అందజేశారు. దాసరి గంగరాజం 25 కేజీల బియ్యం అందజేసి వారికి అండగా నిలిచారు. నిరుపేద యువతి వివాహానికి దాతలు అండగా నిలవాలని కోరారు.

## మాదిగ అమరులకు కొవ్వత్తుల నివాళి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ పోరులో ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో మాదిగ, మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కన్నూరి ధర్మేందర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని, వర్గీకరణకు మద్దతునిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్యాగమూర్తుల సాక్షిగా ఈ సందర్భంగా యావత్ మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రామగుండం కార్పొరేషన్ కన్వీనర్ ఇరుగురాళ్ల శివకుమార్, జిల్లా నాయకులు పల్లె బాపు మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, కొండల రాజేందర్ మాదిగ, ఈదునూరి కొమురయ్య మాదిగ, ఏలూరి రాంబాబు మాదిగ, కుడిదెల వెంకట్ మాదిగ తదితరులున్నారు.

# శ్రీపాదరావు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి

### -జయంతి వేడుకల్లో పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు ఆశయ సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానని శ్రీపాదరావు తనయుడు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శ్రీపాదరావు 88వ జయంతిని ఆదివారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో శ్రీపాద చౌక్ వద్ద ఉన్న దుద్దిల్ల శ్రీపాద రావు గారి విగ్రహానికి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్ర నియోజకవర్గం అభివృద్ధి కోసం తను ప్రాణం ఉన్నంతవరకు కృషి చేసిన తన తండ్రి శ్రీపాదరావు ఆశయ సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. మారుమూల అటవీ ప్రాంతంలో సైతం అభివృద్ధి ఫలాలను అందిం చిన ఘనత శ్రీపాద రావుకే



దక్కిందన్నారు. తన తండ్రి స్ఫూర్తితో మంథని నియోజ కవర్గ మరింత అభివృద్ధి చేయడానికి తాను కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ కార్య కర్తలు అందరూ శ్రీ పాదరావు ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం రావు చెరువు కట్ట లో మరియు ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీపాద రావు గారి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు మరియు హాస్పటల్లో పనిచేసే సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం చేశారు. అదేవిధంగా మంథని బస్టాండ్ ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్ లను పంపిణీ చేశారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రమ సురేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, శ్రీరంభట్ల సంతోషిని, అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, మాజీ ఎంపీపీ కొండా శంకర్, ఎరుకల ప్రవీణ్, ఉప్పట్ల శ్రీనివాస్, పరుపవేణ మోహన్ యాదవ్, తో పాటు పలువురు పాల్గొన్నారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి మంథని పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథని సాయి చరణ్ ( టీంకు) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లనీలు అందించి వారి దహార్తి నీ తీర్చాలని ఆయన అన్నారు

## అజాత శత్రువు మాజీ స్పీకర్ శ్రీపాదరావు

### -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

### -రామగుండం కమిషనరేట్ ఘనంగా శ్రీపాద రావు జయంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువు మాజీ స్పీకర్ శ్రీపాద రావు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్‌గా పని చేశారని తెలిపారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్‌గా,సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్‌ఎంబి బ్యాంకు చెర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారని తెలిపారు. ఏప్రిల్ 13, 1999న మహాదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారని తెలిపారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలం చెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, శాసన సభాదిపతిగా పదవీ చేపట్టి పదవికే వన్నె తెచ్చారని అన్నారు. రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐలు వామనమూర్తి, శ్రీనివాస్, సంపత్, సిసి హరీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు చదువే అత్యుత్తమైన ఆయుధం

- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఏకలవ్య రెసిడెన్షియల్ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- విద్యార్థులకు అందిస్తున్న భోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆరా

ఎల్లారెడ్డిపేట, ప్రభాత వార్త:



జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు చదువే అత్యుత్తమైన ఆయుధమని, మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిత్యం సాధన చేయడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, టాయిలెట్స్, మైదానం, విద్యార్థులకు కల్పిస్తున్న ఇతర మౌలిక వసతులు, సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని, చదువే సమాజంలో విలువైన, అత్యుత్తమైన ఆయుధమని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి, తమ తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని అన్నారు. చదువును మించిన ఆయుధం లేదని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యాలయంలోని ప్రతీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులను ప్రత్యే ఏమైనా సమస్యలు ఉన్నాయా? భోజనం ఎలా ఉంది? ఉపాధ్యాయుల భోధన ఏ విధంగా ఉంది? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏ విధంగా సన్నద్ధమవుతున్నారు అని ఆరా తీశారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలను సంధించి, విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమంగా రాణించాలని అన్నారు. మెరుగైన ఫలితాలు రావాలంటే ప్రతినిత్యం సాధన చేయాలని సూచించారు. విద్యార్థులకు అత్యుత్తమ భోధన అందిచడంతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ ను సందర్శించి, భోజన తయారీ విధానాన్ని, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యాలయం పరిసరాల్లో ఉన్న గడ్డిని తొలగించి, మొత్తం శుభ్రం చేయించాలని గ్రామ పంచాయితీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.

## జగిత్యాల బచపన్ స్కూల్.. అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లకు జాతీయ స్థాయి ఫ్రాంచైజ్ అవార్డులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన బచపన్ స్కూల్ మరియు అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ బ్రాంచీలకు 2024 25 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయి ఉత్తమ ఫ్రాంచైజ్ అవార్డులు వరించడం జరిగింది. బచపన్ కు ఇన్నోవేటివ్ లెర్నింగ్ స్పేస్ విభాగంలో మరియు ఎహెచ్ పిస్ కు స్టెల్లార్ స్కూల్ అఫ్ ది ఇయర్ విభాగంలో అవార్డులు దక్కాయి. శనివారం న్యూఢిల్లీ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ప్రముఖ బాడ్మింటన్ ప్లేయర్ సైనా నెహ్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని స్కూల్ డైరెక్టర్ లు గడ్డం రాణి రెడ్డి, వెల్మ సమత రెడ్డి లకు అవార్డులు అందచేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సారి జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తూ, పిల్లల నైపుణ్యాలను పెంచడానికి మారుతున్న ప్రపంచంతో పోటీ పడుతూ ముందుకు సాగడానికి కావాల్సి న అన్ని వసతులను, టీచింగ్ పద్ధతులను అవలంబిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ నిరంతరం నూతన పద్ధతులతో విద్యార్థులు ఎదుగుదలకు కృషి చేయడానికి తమ విద్యార్థుల తల్లి దండ్రుల సహకారం ఎప్పటికి మరువలేనిదని మరియు టీచింగ్ బృందం సమిష్టి కృషి తోనే ఇది సాధ్యపడుతుందని వారందరికీ ధన్యవాదాలు తెలియచేసారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడానికి కృషి చేస్తామని తెలియచేసారు.

# నా మీద కోపం బీదోళ్ళ మీద తీసుడేంది

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కేటీఆర్

తంగళ్ళపల్లి,మార్చి 2, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో గత వారం రోజుల క్రితం జైలుకు వెళ్లి బెయిల్ పై ఇంటికి వచ్చిన అబ్బాడి రాజిరెడ్డిని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సారీ రాజన్న నామీద కోపం నీమీద తీశారు అని అన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని నేను ఎక్కడా చూడలేదని విమర్శించారు.కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ పార్టీ మారిందని ఫైరయ్యారు. బాధపడ కుర్రి ,భయపడకుర్రు ఎవ్వలకేమైనా ఇదే రకంగా కాపాడుకుంటా అండగా ఉండి ఆదుకుంటానని భరోసా కల్పించారు.గరిబోళ్లకు కులం మతం ఉండదు,నీకు నిజంగా అసైన్డ్ భూమి ఉంటే ఉండనీ,ఎందుకు ఉండొద్దు అని పేర్కొన్నారు. అసైన్డ్ భూమి అనేదే పేదలకు ఇచ్చేంది అని తెలిపారు.10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే,మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ అని ప్రశ్నించారు.మన ప్రభుత్వ పాలనలో మన పని మనం చేసుకుంటు ప్రజలకు అండగా ఉన్నాం అని అన్నారు. కాంగ్రెసోల్లు వచ్చిన,బిజెపోల్లు వచ్చిన వాళ్లకు లాభం చేసినం కానీ నష్టం చేయలే అని అన్నారు.ఒక పేదోడు బతుకుదెరువు కోసం టీ స్టాల్ పెట్టుకుంటే దాన్ని కూడా తీసేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మండి పడ్డారు.మళ్ళ మంచి రోజులు వస్తాయి,ఇప్పుడు,అప్పుడు మీకు అండగా నేనే ఉంటా అని ధైర్యం కల్పించారు.కేటీఆర్ వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావ్,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్,గూడూరు ప్రవీణ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు,నాయకులు తాండ్ర రవీందర్రావు,విజయేందర్ రెడ్డి, వెంకట్రావు, వేణుగోపాలరావు,మిరాల భాస్కర్ యాదవ్,జక్కుల రవీందర్,జక్కుల నాగరాజు, ఎసిరెడ్డి రామ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,నక్క కొమురయ్య,కొయ్యడ రమేష్,మోతే మహేష్, సిలివేరి చిరంజీవి,గుండు ప్రేమ్,మాట్ల శంకర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు